# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) శనివారం13 జూలై 2024 పేజీలు : 12 Digital Edition


## వారిని స్వయంగా కేసీఆరే పంపుతున్నారు...



కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఈ చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వయంగా కేసీఆర్ .. సొంత ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి పంపుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల ఏకైక గ్యారంటీ నరేంద్ర మోదీ అని తెలిపారు. అవినీతి నుంచి బయట పడేందుకు కాంగ్రెస్‌కు కేసీఆర్ సహకరిస్తున్నారని ఆరోపించారు. సెక్యూరిటీ లేకుండా.. రాహుల్ గాంధీ ఉస్మానియా యూనివర్సిటీకి రావాలని సవాల్ విసిరారు. నిరుద్యోగులను పోలీసుల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అణిచివేస్తోందని కేంద్ర మంత్రి మండిపడ్డారు. రాహుల్ గాంధీని సొంత పార్టీ వారే ప్రధాని అభ్యర్థిగా అంగీకరించలేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలకు పెద్ద పీఠ వేస్తుందన్నారు. బీజేపీ కార్యకర్తల గెలుపే రాష్ట్ర బీజేపీ నాయకత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీతో తెలంగాణ ప్రజలు మోసపోయారన్నారు.కాంగ్రెస్‌ను ప్రజలు వ్యతిరేకించారనటానికి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధులు కూడా నరేంద్ర మోదీ మాత్రమే గ్యారంటీ అంటున్నారన్నారు. ధర్మం, తెలంగాణ పేదల కోసం పోరాడేది బీజేపీ మాత్రమే అని చెప్పుకొచ్చారు. బీజేపీ కార్యకర్తల పోరాటం వలనే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 8సీట్లు వచ్చాయన్నారు. రైతులను మోసం చేసే విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందన్నారు..

## కాంగ్రెస్లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణలో కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ భాగంగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ గూటికి చేరారు. సీఎం రేవంత్ సమక్షంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే హస్తం పార్టీలో చేరిపోయారు. దీంతో, కాంగ్రెస్లోలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంఖ్య ఎనిమిదికి చేరింది., రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ హస్తం పార్టీలోకి ఆహ్వానించారు. ఇక, తాజాగా ప్రకాశ్ గౌడ్ చేరికతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి చేరిన వారి సంఖ్య ఎనిమిదికి చేరుకుంది. మరోవైపు.. రేపు మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్లో చేరుతున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఇంకా పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరుతారని హస్తం నేతలు చెబుతున్నారు.



## బద్రీనాథ్ హైవే మూసివేత..

చిక్కుకుపోయిన 3000 మంది యాత్రికులు!



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

బద్రీనాథ్ హైవేని వరుసగా మూడో రోజు మూసి వేయడంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు 3,000 మంది యాత్రికులు, ప్రయాణికులు అక్కడే చిక్కుకుపోయారు. జోషిమఠ్ వద్ద కొండచరియలు విరిగి పడడంతో రహదారిని మూసివేశారు. మరో 24 గంటల పాటు రోడ్డును బ్లాక్‌చేయనున్నట్లు సమాచారం. ప్రయాణికులను ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సహాయంతో సురక్షితంగా తరలిస్తున్నామని, ఆహారం, నీరు అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

## జైలుకు వెళ్లే వారిని కాంగ్రెస్లో చేర్చుకోము



మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణలో తన ఏకైక లక్ష్యంనెరవేరిందన్నారు మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇదే సమయంలో తెలంగాణలో జైలుకు వెళ్లే నేతలను తాము కాంగ్రెస్లో పార్టీలో చేర్చుకోము అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. కురియన్ కమిటీని కలిశాను. పార్లమెంట్ ఎన్నికలు ఏవిధంగా జరిగాయని అడిగారు. భువనగిరి ఇంఛార్జ్ గా భారీ మెజార్టీతో గెలిపించానని చెప్పాను. భువనగిరిలో బీజేపీ గెలుస్తుందనే టాక్ ఉంది. కానీ, నేను ఇంఛార్జ్ గా వెళ్లిన తర్వాత కాంగ్రెస్ విజయం సాధించింది. ఆరుగురు ఎమ్మెల్యేలు, ఒక అభ్యర్థి అందరం కలిసికట్టుగా పనిచేశాము. రెండు లక్షల మెజార్టీ వచ్చిందని చెప్పాను అని అన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర రాజకీయాలపై స్పందిస్తూ.. తెలంగాణలో నా ఏకైక లక్ష్యం నెరవేరింది. నాకు ఇంకో లక్ష్యం ఉంది.. కేసీఆర్ను జైలుకు పంపడమే. బీఆర్ఎస్ సమాధి అయ్యింది. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. బీఆర్ఎస్ కుటుంబ పార్టీ. . కాంగ్రెస్లో అందరికీ స్వేచ్ఛ ఉంటుంది. బీఆర్ఎస్లో ఎవ్వరూ ఉండరు. హరీష్ రావు బీజేపీలోకి వెళ్లేందుకు రెడీగా ఉన్నాడు. జగదీష్ రెడ్డిని మేము కాంగ్రెస్లో చేర్చుకోము. ఆయన జైలుకు వెళ్లే వ్యక్తి. జైలుకు వెళ్లే వారిని ఎవరిని మేము కాంగ్రెస్లో చేర్చుకోము' అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.

## మోదీ పది సంవత్సరాలుగా మోసం చేస్తున్నారు

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::



ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు వందల కోట్లు వచ్చి ఆదుకున్నారని, కానీ, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు ఎవరూ ఉక్కు పరిశ్రమను పట్టించుకోలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. . మేం మోదీతో మాట్లాడతాం... ప్రైవేటీకరణ కాకుండా ఒప్పిస్తాం అని ఇప్పుడు టీడీపీ వాళ్లు మాట్లాడుతున్నారని. మరి మోదీ ఒప్పుకోకపోతే విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తారా? అని షర్మిల టీడీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు.ఏ మోదీతో మాట్లాడతారు? మోదీ మనల్ని పది సంవత్సరాలుగా మోసం చేస్తున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని మోదీ 2014లో తిరుపతిలో మాటివ్వలేదా? ఈ పదేళ్లలో మోదీ ఒక్క వాగ్దానమైనా నిలబెట్టుకోగలిగారా? ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోర్టులు, రాజధాని. ఇలా ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నారా? మరి అదే మోదీ మీద మాకు నమ్మకం ఉంది. ఆదుకుంటారు అని టీడీపీ వాళ్లు చెబుతున్నారు... రాత్రి పడిన గుంతలోనే పగటిపూట కూడా పడతారా? అనేది టీడీపీ ఆలోచించుకోవాలి. ప్రజలకు ఏం చెప్పి అధికారంలోకి వచ్చారో టీడీపీ నేతలు ఒకసారి పరిశీలన చేసుకోవాలి" అని షర్మిల అన్నారు.

## రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టండి





అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

సచివాలయంలో ఆర్‌అండ్ బీ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రోడ్ల దుస్థితి, నిధుల అవసరం, ప్రస్తుతం ఉన్న సమస్యలపై సీఎంకు అధికారులు వివరించారు. రాష్ట్రంలో 4,151 కిలోమీటర్ల మేర రోడ్లపై గుంతలు ఉన్నాయని, తక్షణమే మరమ్మతులు చేయాల్సిన రోడ్లు మరో 2,936 కిలోమీటర్లు మేర ఉన్నాయని వివరించారు. మొత్తంగా రాష్ట్రంలో 7,087 కిలోమీటర్ల పరిధిలో తక్షణం పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని, వీటి కోసం కనీసం రూ.300 కోట్ల నిధులు అవసరం అని తెలిపారు. గుంతలు పూడ్చే పనులు వెంటనే చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అత్యవసరంగా బాగు చేయాల్సిన రోడ్లపైనా దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. రోడ్ల మరమ్మతులు, నిర్మాణంలో కొత్త, మెరుగైన సాంకేతికతను వినియోగించే విషయంపై తిరుపతి ఐఐటి, ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు, ప్రభుత్వ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులతో చర్చించారు. ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులు సమీక్షలో పాల్గొన్నారు.

## తల్లికి వందనం అమలుకు రంగం సిద్ధం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::




ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న "తల్లికి వందనం" కార్యక్రమం అమలుకు రంగం సిద్ధమైంది. ఈ కార్యక్రమాన్ని చంద్రబాబు సర్కారు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ఎన్నికల ప్రచారం రాష్ట్రంలో ఒకటి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదివే విద్యార్థులకు 'తల్లికి వందనం', 'స్టూడెంట్ కిట్' అందజేస్తామని ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పథకం అమలు చేసిందని అది ఇంట్లో ఒక్కరికి మాత్రమే చెల్లించేదని, కానీ కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద ?15వేలు ఆర్థిక సాయంతోపాటు స్టూడెంట్ కిట్ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని త్వరలోనే అమలు చేసేందుకు ప్రభుత్వం రెడీ అయ్యింది.

## కవిత బెయిల్ పిటిషన్ విచారణపై వాయిదా



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్బీ

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ కోరుతూ బీఆర్ఎస్ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్పై విచారణనురోస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో కవిత పాత్రపై సీబీఐ దాఖలు చేసిన చార్జిషీటును తీసుకునే అంశం, సీబీఐ కేసులో బెయిల్ఇచ్చే పిటిషన్పై విచారణను వేసింది. తదుపరివిచారణను రూస్ అవెన్యూ కోర్టు జూలై 22కి వాయిదావేసింది. ఈ మేరకు ట్రయల్ కోర్టు జడ్జి కావేరి భవేజా తెలిపారు. సీబీఐ ఛార్జిషీట్లో తప్పులు ఉన్నాయని కవిత తరఫున సీనియర్ న్యాయవాది నితీశ్ రాణా వాదనలు వినిపించారు. ఛార్జిషీట్లో ఎలాంటి తప్పులు లేవని సీబీఐ తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

# ఫామ్ హౌస్ పిలుచుకొని కెసిఆర్, కేటీఆర్ లు కాళ్లు మొక్కినా బీఆర్ఎస్

# ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఆ పార్టీలో ఉండటం లేదు



పదేళ్లుగా సొంత పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలనే అవమానించిన చరిత్ర కేసీఆర్ ది నిరుద్యోగుల రెచ్చగొడుతున్న మీరు.. తెలంగాణలోని ఏ యూనివర్సిటీలోన అడుగుపెట్టే దమ్ముందా..? కేసిఆర్ కేటీఆర్ లపై ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పెర్మల పవన్ ఫైర్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పదేళ్లుగా సొంత పార్టీ మంత్రులు,ఎమ్మెల్యేలను ఇంటి గేటు లోపలికి రానివ్వకుండా తరిమికొట్టి వారిని కేసీఆర్ తీవ్రంగా అవమానించారని అందుకే ఇప్పుడు ఫామ్ హౌస్ కు పిలుచుకొని కాళ్ళు మొక్కినా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ పార్టీలో ఇమడ లేక కాంగ్రెస్లోకి వస్తున్నారని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పెర్మల పవన్ అన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కనీసం నీ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఏనాడైనా గౌరవించావా..? అందుకే నీకు ఈ గతి పట్టిందని పేర్కొన్నారు.ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వకుండా అవమానించినప్పుడు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం గుర్తు రాలేదా కేటీఆర్..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు కూడా కాక ముందే ఈ ప్రభుత్వం కొనసాగదని, కూలిపోతుందని, పడిపోతుందని.. ఒకవైపు కేటీఆర్, మరోవైపు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లు మాట్లాడారు. ఆఖరికి కాలు విరిగి యశోద ఆసుపత్రిలో పడుకున్న కేసీఆర్ కూడా ప్రభుత్వం ఉండదని రెచ్చగొట్టింది నిజం కాదా..? అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పెర్మల పవన్ వ్యాఖ్యానించారు.బిజెపి,బీఆర్ఎస్ లు ఒక్కటై అప్రజాస్వామికంగా తమ ప్రభుత్వాన్ని కూల్చాలని కుట్ర చేస్తే.. ప్రజాస్వామ్యుతంగా తమ పార్టీలోకి వచ్చే వారిని రేవంత్ రెడ్డి ఆహ్వానిస్తున్నరని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయిందని, అవినీతి చేస్తే కొడుకు అయినా బిడ్డ అయినా అల్లుడైన సహించేది లేదని చెప్పిన కేసిఆర్ కు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఇరికిన బిడ్డ కవిత ను బయటకు తీసుకొచ్చేందుకు అపసోపాలు పడుతున్నారన్నారు.ఇందుకు మోడీతో కుమ్మక్కై బిడ్డను జైలు నుంచి విడిపించి.. తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలన్న కుట్ర చేశాడని ఆరోపించారు.అందుకే తమ పార్టీలోకి వచ్చే ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు కనీసం తమ సమస్యలు చెప్పుకునే హక్కు కూడా లేకుండా ధర్నా చౌక్ ని ఎత్తేసిన దుర్మార్గ చరిత్ర మీది కాదా..? ప్రజాస్వామ్యం రాజ్యాంగ హక్కుల గురించి మీరా మాట్లాడేది.? అని కేటీఆర్ పై ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పెర్మల పవన్ ఫైర్ అయ్యారు. ఎంతోమంది నిరుద్యోగ యువత తమ ఆస్తులను తాకట్టు పెట్టి కోచింగ్ లు తీసుకొని.. పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారని ఆయన అన్నారు.కోచింగ్ సెంటర్ల నిర్వాహకుల నుంచి కమిషన్లు తినమరిగిన కేసీఆర్,కేటీఆర్, హరీష్ రావు,సంతోష్ రావులు.. నిరుద్యోగులను పరీక్షలు వాయిదా వేయించాలని ఉసిగొల్పుతున్నారని అయన తెలిపారు. ఉద్యోగాలు కల్పించాలని కోరడం పోయి వాయిదా వేయించాలని చెప్పడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు.పదేళ్లలో ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావులు... ఏ ఒక్క రోజైనా ఉస్మానియా యూనివర్సిటీకి అడుగు పెట్టారా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా తెలంగాణలోని ఏ యూనివర్సిటీలోనైనా అడుగుపెట్టే దమ్ము మీకుందా..? అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పెర్మల పవన్ ప్రశ్నించారు. పింక్ పార్టీల రౌడీలు విద్యార్థుల ముసుగులో.. డీఎస్సీ, గ్రూప్ -2 పరీక్షలు వాయిదా వేయించాలని కృత్రిమ ఉద్యమాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నిజమైన అభ్యర్థుల జీవితాలు ఆగం చేయాలని చూస్తున్నారని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పెర్మల పవన్ విమర్శించారు.

## బాలాజీ మిఠాయి బండార్ ను ప్రారంభించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూలై12 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ బస్టాప్ లో శ్రీ బాలాజీ మిఠాయి భండార్ మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# అమెజాన్ సహకారంతో అంగన్వాడి భవన నిర్మాణం

అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై12 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం లోని నేదునూరు గ్రామంలో అమెజాన్ కంపెనీ సహకారంతో అంగన్వాడి భవనాన్ని నిర్మించి అట్టి భవనాన్ని లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.










## బేకరి షాపులలో పరిశుభ్రత పాటించాలి

హాలియా మున్సిపల్ కమిషనర్ :యండి మన్వర్ అలి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// హాలియా మున్సిపాలిటీ//





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణ పరిధిలోగల బేకరీల షాపుల పరిశుభ్రతను పరిశీలించిన హాలియా మున్సిపల్ కమిషనర్ యండి మున్వర్అలీ పరిశుభ్రత పాటించకుండ,తాగేటి, తినేటి పదార్థాల యొక్క గడువు తేదీ ముగిసిపోయిన వాటిని విక్రయించిన బేకరీ షాపు వాళ్లకు జరిమానా విధిస్తూ షాపులను సీజ్ చేయబడునని హెచ్చరించారు.ఇట్టి పరిశీలనలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్,బిల్ కలెక్టర్లు ఉమర్,శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు

## ఈటెల రాజేందర్ కి స్వాగతం పలికిన అందెల శ్రీరాములు



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై12 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ లో జరుగుతున్నటువంటి తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు రాజ్యసభ సభ్యులు, జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ని మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని విస్తృతస్థాయి సమావేశానికి స్వాగతం పలికారు..!



# అమరజీవి కామ్రేడ్ నోముల రామిరెడ్డి ఆశయాలను సాధిద్దాం.

మాటూరి బాలరాజు
వలిగొండ జులై 12 ప్రజా.గొంతుక ప్రతినిధి



అమరజీవి కామ్రేడ్ నోముల రాంరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన ఆశయాలని సాధించినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘననివాళని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు శుక్రవారం వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో నోముల రామి రెడ్డి 18 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల రామిరెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగిన సిపిఎం డివిజన్ నాయకులు కందాల రంగారెడ్డి సారధ్యంలో సంగెం గ్రామంలో ప్రభుత్వ బంచరాయి,పోరంబోకు భూములను భూమిలేని పేదలకు పంచాలని వివిధ కులాల వృత్తిదారులకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాల మెడలు వంచి వారందరికీ ప్రభుత్వ భూములు ఇప్పించారన్నారు.కల్లుగీత కార్మికుల హక్కుల కోసం,దున్నేవాడికే భూమి అనే నినాదంతో పోరాటాలు నిర్వహించారని అన్నారుసంగం గ్రామం తో పాటు పరిసర గ్రామాలుగా ఉన్న వర్కట్ పల్లి, గోకారం,ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో సిపిఎం పార్టీ విస్తరణ కోసం నిరంతరం కృషి చేశారని పేదల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా నాయకత్వమంలో సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటం నిర్వహించారని వారి యొక్క స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాంరెడ్డి సహచరులు సింగిల్ విండో చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మాజీ సర్పంచ్ లు కీసరి రాంరెడ్డి కాసుల కృష్ణ,మాజీ ఎంపీటీసీ పబ్బతి మల్లేశం,సిపిఎం శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి, నోముల జంగారెడ్డి,అంగిడి దేవేందర్ రెడ్డి,సురకంటి లక్ష్మారెడ్డి,ఏనుగు ప్రభాకర్ రెడ్డి,బండి శంకరయ్య,వరికుప్పల మల్లేశం,కీసరి రంగారెడ్డి,మెట్టు రవీందర్ రెడ్డి,చేగురి నర్సింహా,నారి రామస్వామి,మాదుగుల వెంకటేశం,జక్కుల వెంకటేశం, రామిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్



ప్రజా గొంతుక ప్రతినిది : శాయంపేట 12/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని వివిధ కారణాలతో మరణించిన బాధిత కుటుంబ సభ్యులను మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదన చారి శుక్రవారం పరామర్శించారు కాట్రపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న గిద్దె మారిరాజు ను పరామర్శించారు సంఘాల థామస్ ను పరామర్శించారు బొమ్మ కంటి శాంతి కుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు పిట్టల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు సాధన పల్లి గ్రామంలో ముత్యం రాజును పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. రాజు పల్లి గ్రామంలో మాదారపు మలహలరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. వీరందరికీ పార్టీ పరంగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు గుర్రం రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, కాట్రపల్లి మాజీ ఉపసర్పంచ్ అజ్మీర జోయ్, ఒంటేరు జనార్ధన్, గౌస్, గజ్జెల రాజు, తదితరులు పాల్గొన్నారు

## నేత్రదాత ముక్కా స్వరూప సంస్కరణ సభ



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్
సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

నేత్రదాత ముక్కా స్వరూప సంస్మరణ సభను వారి నివాసం, జమ్మికుంట మండలం,మోత్కులగూడెం గ్రామంలో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు యం.నరహరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .నేత్రదాతకు నివాళులు అర్పించి మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు, వ్యవస్థాపకులు అయిన శ్రవణ్ కుమార్ హాజరై నేత్ర,అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త ముక్కా కృష్ణమూర్తి, కుమారుడు కోడలు శ్రవణ్ కుమార్, శిరీష లకు, కూతుర్లు అల్లుండ్లు శైలజ,రాజు..సరిత , వివేక్ గార్లకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తలు గర్రెపల్లి వెంకటేశ్వర్లు సూర్య కిరణ్ ,బచ్చు వీరలింగం తదితరులు పాల్గొని, సమాజహితం కోరి నేత్రదానం చేసిన ముక్కా కుటుంబానికి అభినందనలు తెలిపారు.వారిని స్ఫూర్తిగా తీసుకొని మరణానంతరం మార్కెట్లో లభించని నేత్ర,అవయవ,శరీర దానాలను చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని మనవి చేశారు.

# చిరుమిల్ల రాకేష్ జన్మదిన వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జండా చౌరస్తా వద్ద బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు ఉప్పు శివకుమార్ , బోయిని మనోజ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ముద్దుబిడ్డ,టీఎస్ టిఎస్ మాజీ చైర్మన్ చిరుమిల్ల రాకేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ, రాకేష్ మీరు మరెన్నో పుట్టినరోజు రోజులు జరుపుకోవాలని నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని, జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనసారా కోరుతూ,ఈ సందర్భంగా బర్త్డే కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ మోబిన్ , ఉనుకొండ ప్రకాష్, బి.ఆర్.ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి ,కౌన్సిలర్స్ లైశెట్టి బిక్షపతి , పెద్ది వెంకటేష్,పస్తం హనుమంతు , పెంచల శ్రీధర్, ఉనుకొండ సునీల్, పుదారి శేఖర్, రాకేష్ స్నేహితులు పుట్ట గట్టయ్య యాదవ్ ,కొమరయ్య, ఓం ప్రకాష్ ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వైద శ్రీనివాస్, వేణుగోపాల్ రావు, పల్లె మధు, చిల్లారపు సంతోష్, సంతోష్ గౌడ్,కంది సంపత్ ,సాయి లక్ష్మణ్, జైదేవ్ లడ్డు, పెంచాల శ్రీకాంత్, జక్కుల శ్రీకాంత్, సుమన్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను ప్రతి ఒక్కరు నాటాలి. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ముందు చూపుతో మాజీ సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టారు
హరితహారం కార్యక్రమాన్ని కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక, కమలాపూర్ జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ మండలాల్లో పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం చేపట్టగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులు ప్రజాప్రతినిధులు తో కలిసి మొక్కలను నాటారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. హరితహార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడం చాలా సంతోషకరమైనదని అన్నారు.గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ ముందు చూపుతో హరితహారం కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎంతో మేలు జరిగిందని గత ప్రభుత్వం హరితహారం కోసం చాలా నిధులు కేటాయించడం జరిగింది.చెట్లను పెంచడం ద్వారా పల్లెల్లో పచ్చదనంతో ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, చెట్లు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో ఉపయోగపడతాయి. చెట్ల ద్వారా వచ్చే గాలి స్వచ్ఛమైనది ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని అన్నారు. ప్రతి ఒక్కరు చెట్లు నాటాలన్నారు. చల్లూరు గ్రామంలో హరితవనాన్ని ద్వారా 21 వేల మొక్కలను మామిడి జామ తో పాటు అనేక చెట్లను నాటడం జరిగిందని హరితహారం కార్యక్రమం లో గతంలో భాగంగా మోడల్ పార్క్ లాంటి పకృతివనాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అవార్డు తీసుకున్న చల్లూరు ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. వన మహోత్సవం లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు . బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## మందమర్రి ఆర్.ఓ.బి బ్రిడ్జిపై సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తాం

రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలోఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎంపీ వంశీకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎంపీ వంశీకృష్ణతో కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జిని ప్రారంభోత్సవం చేసినారు 22 90 కోట్ల నిధులతో నిర్మించిన ఈ బ్రిడ్జిని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని త్వరలోనే ఎంపీ సహాయంతో సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేస్తామని మందమారిలో రోడ్లు డ్రైనేజీ త్రాగునీరు రెండు కోట్లు కేటాయించాలని మరో నాలుగు కోట్లు మంజూరు చేస్తానని 14 వార్డుల్లో మౌలిక సదుపాయం కల్పించడానికి 78 లక్షల నిధులు కేటాయించామన్నారు త్వరలోనే కేతనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జిని పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు దుర్గం నరేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొరటికల్ లో పరిశుభ్రత పైన అవగాహన కల్పించిన

# ఆరోగ్య సిబ్బంది



ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి

ఆత్మకూరు మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో శానిటేషన్ మరియు డ్రై డే సందర్భంగా పారిశ్యుద్దం , పరిశుభ్రత మీద స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గ్రామాలు అన్ని పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక అధికారులను నియమించి గ్రామల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది అని అన్నారు . గ్రామ పంచాయతీ కార్మికుల సహకారంతో ప్రతి రోజు వాడ వాడలను శుభ్రం చేస్తూ చెత్త చెదారం లేకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని అన్నారు . మోరీలల్లో ప్లాస్టిక్ కవర్లు వెయ్యొద్దు అని ప్రజలను కోరారు . సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ఆరోగ్య ఇబ్బందులు అనిపించిన వెంటనే స్థానిక ఏ ఎన్ ఎం , ఆశా కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు . గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు . ప్రతి ఒక్కరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కట్టెకోలా సత్తయ్య గౌడ్ , పంచాయతీ కార్యదర్శి నరేందర్ , కందడి అనంత రెడ్డి , జోగు దేవయ్య , ఆశా కార్యకర్తలు హేమలత , నవ్య , శశిరేఖ , అంగన్వాడి టీచర్ అక్తర్ బేగం , కిష్టయ్య , ఇస్తారి , నరేందర్ , గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎమ్మెల్యే వివేక్




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి.జైపూర్ మండల కేంద్రం లో రైతు వేదికలో 39 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని త్వరలోనే రైతు 2 లక్షల రుణమాఫీ ప్రతి ఇంట్లో గృహిణికి 2500 రూపాయలు వారి అకౌంట్లో వేస్తామని.పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వేణుగోపాల స్వామి దేవాలయంలో ఘనంగా భజనలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కుదునూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కో-ఆర్డినేటర్ కర్నాటి.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్ర మాలను ధర్మాచార్యులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు మూడు రోజులుగా భజన కార్యక్రమాలునిర్వహించి ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్ర మంలో భాగంగా కుదునూరు వేణుగోపాల స్వామి దేవాలయంలో ముందుగా రేగుబల్లి భజన బృందం చే అంగరంగ వైభవంగా భజన నిర్వహించి అనంతరం ఆషాడ మాసం శుక్రవారం వేద పండితులు మాగి విశ్వనాథ శర్మ మహిళ లచే కుంకుమ పూజ జరిపించారు.పూజ అనంతరం భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించి వేద పండితుల ఆశీర్వచనం భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాకులు నల్లపు. శేషగిరిరావు,ధర్మాచా ర్యులు పందిళ్ళపల్లి. వెంకటేశ్వర్లు శ్రీధర్, జనార్దన్ రావు,తోట. విష్ణుమూర్తి,ఎడారి. వెంకట రాజు, ఐనావోలు. శ్రీనివాసరావు,మహిళా భక్తులు రేగుబల్లి భజన కళాకా రులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ ఐడీ కార్డు ఉంటే....

# ఇంటి దగ్గరనే వైద్యం



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై12 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామంలో లేబర్ ఐడి కార్డు ఉన్నవాళ్ళందరికీ లేబర్ ఆఫీస్ నుంచి వచ్చి స్వయంగా ఇంటింటికి తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది లేబర్ ఐడి కార్డులు ఉన్నవాళ్లు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు గ్రామ ప్రజలకు ముఖ్య విజ్ఞప్తిగా... లేబర్ పని చేసే వ్యక్తులందరూ కూడా ప్రతి ఒక్కరూ లేబర్ ఐడి కార్డు తీసుకున్నట్లయితే దానివల్ల చాలా ప్రయోజనాలు కలిగి ఉంటాయి అని తెలియజేయడం జరిగింది

## పులి గుండాల స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయుల్ని నియమించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురువారం నాడు పులిగుండాల గ్రామంలో సోడి బాలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ పులిగుండాల గ్రామంలో ఐటీడీఏ నుండి నడుస్తున్న ప్రైమరీ స్కూల్లో ప్రధానోపాధ్యాయులను గతంలో సస్పెండ్ చేసిన గిరిజన సంక్షేమ శాఖ అధికారులు మళ్లీ ప్రధాన ఉపాధ్యాయులను నియమించకుండా గాలికి వదిలేసారని ఆరోపించారు.మారుమూల ప్రాంతంలో నడుస్తున్న జిల్లా పరిషత్ మండల పరిషత్ ఐటీడీఏ స్కూల్ లలో ఉపాధ్యాయులు సమయానికి బడికి రాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆదివాసి విద్యార్థులకు సరైన విద్యాబోధన అందడం లేదని విమర్శించారు లోన ఏరియాలో నడుస్తున్న స్కూళ్లపై ఐటిడిఏ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఆదివాసి విద్యార్థులకు సరైన విద్యా బోధన అందే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మల్లం విష్ణు.మల్లం నాని. బాబు. కనితి సమ్మయ్య. మల్లం జగపతి. సోడి జగదీష్. మల్లం భద్రయ్య. మల్లం తిరుపతమ్మ. మల్లం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# "మహేశ్వరం మోడల్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్స్ ఏర్పాటు కోసం వెరిజాన్ సంస్థ చేయూత"

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 12 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో "సిటిజెన్ వెరిజన్ ఇండియా స్పైస్ సాఫ్ట్ వేర్ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో మరియు ఇండియా లిటరసీ ప్రాజెక్టు వారి సౌజన్యంతో 12 కంప్యూటర్లతో ఐసిటీ కంప్యూటర్ ల్యాబ్, 1లాప్ టాప్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటుతో స్మార్ట్ క్లాస్ రూమ్, ఫిజికల్ సైన్స్ ల్యాబ్ మరియు బయోలాజికల్ ల్యాబులను సుందర్ సదాపతి, సీనియర్ డైరెక్టర్ ప్రారంభించారువేరిజన్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని వినియోగించుకొని ప్రత్యక్ష అనుభవాల ద్వారా సబ్జెక్టు పై అవగాహన పెంపొందించుకునేలా కంప్యూటర్ ల్యాబ్స్ మరియు సైన్స్ ల్యాబ్స్ ను వినియోగించుకోవాలని కోరారు మరియు విద్యార్థులకు క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి విజేతలకు అవార్డులను ప్రధానం చేయడం జరిగిందిఅలాగే మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించి భవిష్యత్తులో విద్యార్థులు తమ గమ్యాలను ఏ విధంగా చేరుకోవాలో విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్ మరియు సంస్థ ప్రతినిధులు సతీష్ మందపాటి,రఘునాథ్ మందపాటి,రఘునాథ్ సింగరావేలు,సుజ్జి, రుద్రయ్య, నిహారిక, అర్చన,రేవతి, సూరవ్ నిధి ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.











# పంచాయతీ అధికారులు శానిటైజేషన్ పై దృష్టి సారించాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం, కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో ముమ్మరంగా శానిటైజేషన్ పై దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ దివ్య నయనల అదేశాలతో వైద్య సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ గృహాల ఆవరణలలో నీటి నిల్వలను పారబోసి, కాలువలలో తిమోఫాస్ ద్రావణం చల్లారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే గా పాటించాలని,జనావాసాలలో నీటి నిల్వలు ఉంటే అవి దోమల వృద్ధికి కారణమవుతాయని ప్రజలకు వివరించారు.కాగా వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎన్ని కార్యక్రమాలు చేసినా గ్రామపంచాయతీల అధికారులకు పారిశుధ్యంపై పట్టింపు లేకపోతే పరిస్థితి మళ్లీ మొదటికే వస్తుందని, గ్రామ పంచాయతీ అధికారులు సిబ్బంది శానిటైజేషన్ పై దృష్టి సారించాలని చర్ల మండల ప్రజలు కోరుతున్నారు.



# బదిలీపై వెళ్తున్న టీచర్లకు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దిర్సంపల్లి ప్రాథమిక పాఠశాలలో గత 14 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కె. వెంకట్ రెడ్డి ఎల్ ఎఫ్ టి , మొగులయ్య, రాంచంద్ర రెడ్డి,భీమ్లా, భాగ్యమ్మ,తయ్యబ బేగం అను ఉపాధ్యాయులను పాఠశాలలో ఘనంగా సన్మానించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. కేశవులు. మాట్లాడుతు బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు వృత్తి ని అంకితభావంతో నిర్వహించారు ఎంతో మంది విద్యార్థులు ఈరోజు ఉన్నత చదువులు అభ్యసిస్తున్నారు, ప్రతి సంవత్సరం ఈ పాఠశాల నుండి చాలా మంది విద్యార్థులు గురుకుల సీట్లు సాధించారంటే అది ఉపాధ్యాయుల కృషే అని గుర్తు చేశారు, మీరు వెళ్లిన పాఠశాలలో ఇదే అంకిత భావంతో పని చేసి తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలవాలని గుర్తు చేశారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు విడదీయారని అనుబంధం ఉందని విద్యార్థులు భవిషత్తులో మంచి ప్రయోజకులుగా ఎదిగి ఉన్నత స్థితిలో ఉండాలని అదే ఉపాధ్యాయులకు గౌరవర్తం అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంకటయ్య,గ్రామ మాజీ సర్పంచ్ సరిత కొండా రెడ్డి, ఎంపీటీసీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గిరిజ, పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ కుమార్, బాలు, శేఖరయ్య, మేఘమాల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత కాశన్న యాదవ్ సవాల్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత కాశన్న యాదవ్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో 46 మందిని పార్టీలో చేర్చుకున్నారని చెప్పారు.తాను చెప్పిన వివరాలు తప్పని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని కాంగ్రెస్ సీనియర్ నేత కాశన్న యాదవ్ అన్నారు. మరి కేటీఆర్ ఏం చేస్తారో చెప్పాలని ఛాలెంజ్ చేశారు. తలసాని టీడీపీకి రాజీనామా చేయకుండానే మంత్రిని చేసింది కేటీఆరేనని పేర్కొన్నారు. గతంలో మండలిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షబీర్ అలీ ప్రతిపక్ష నేతగా ఉన్నా%ౌ% దాన్ని లేకుండా చేసింది కేటీఆరేనని కాంగ్రెస్ సీనియర్ నేత కాశన్న యాదవ్ అన్నారు. తేదీల వారీగా కేటీఆర్ ఎమ్మెల్యేలను చేర్చుకున్న లిస్ట్ చెప్పడానికి కూడా రెడీ అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత కాశన్న యాదవ్ పేర్కొన్నారు. సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, వీరేశం%ౌ% ఇలా వరుస బెట్టి చేర్చుకున్నది కేటీరేనని చెప్పుకొచ్చారు. తాను చెప్పిన వివరాలు తప్పు అని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని ఆయన ఛాలెంజ్ చేశారు. నువ్వేం చేస్తావో చెప్పు.. లేదంటే మాట్లాడకుండా ఊరుకో అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత కాశన్న యాదవ్ సవాల్ విసిరారు.

# పంచాయతీల కాల పరిమితి ముగిసింది.. వెంటనే ఎన్నికలు జరపాలి.

బీజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బి.శ్రీనివాస్ సోలంకి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణలో ఏమి మారలేదని బీజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బి.శ్రీనివాస్ సోలంకి విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన హామీల అమలులో వైఫల్యంపై పోరాటం చేయాలని రాజకీయ తీర్మానం చేశామన్నారు.రైతు భరోసా 15 వేలు ఇస్తామని చెప్పారని.. ఇప్పటి వరకు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ వన్ పోస్టుల్లో అదనంగా కేవలం 60 పోస్టులు మాత్రమే ఇచ్చారన్నారు. ఒక పరీక్షకు మరో పరీక్షకు ముప్పై రోజుల గడువు ఇవ్వాలని కోరితే ప్రతిపక్షాలు పనిలేక చేస్తున్నాయని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్షంలో ఒకమాట%ౌ% అధికారంలోకి వచ్చాక మరోమాట మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డీఎస్సీ ఒక నెల వాయిదా వేయాలని కోరుతున్న అభ్యర్థుల ఆందోళనకు మద్దతు ఇస్తున్నామన్నారు. నాలుగు లక్షల నెల జీతం ఏడు మాసాలుగా రేవంత్ రెడ్డి తీసుకుంటున్నారని.. నాలుగు వేల నిరుద్యోగ భృతి మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌ను అరెస్ట్ చేయడం వెనక ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని బీజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బి.శ్రీనివాస్ సోలంకి ప్రశ్నించారు. అధికారులను అరెస్ట్ చేస్తున్నారు.. పనులు చేయించిన అప్పటి మంత్రులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నలు గుప్పించారు. ధరణి పరిస్థితి ఎంటి ? ధరణి పేరు మీద లక్షల ఎకరాలు గత ప్రభుత్వ పెద్దలు తిన్నారు%ౌ% ఈ ప్రభుత్వం అదే చేస్తుందని ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు ఎవరో తేల్చడానికి, మంత్రి పదవుల భర్తీ కోసం ఢిల్లీకి వారం రోజులు వెళ్తున్నారని విమర్శించారు. పంచాయతీల కాల పరిమితి ముగిసింది.. వెంటనే ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

కులగణన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నికలు వాయిదా వేసేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూం ఇళ్లకు నెలకు 1200 కోట్ల రూపాయల వడ్డీ కడుతున్నారని.. ఆ ఇళ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ లో చేరారు తప్పితే ఏమీ మారలేదన్నారు. కాంగ్రెస్ కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు బీజేపీలోకి వస్తారని బీజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బి.శ్రీనివాస్ సోలంకి పేర్కొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. అమరవీరుల త్యాగం మరువలేనిది



ప్రజా గొంతుక న్యూస్ // భీమదేవరపల్లి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి వల్ల నిర్మాణమైన భారత రాజ్యాంగం వల్ల 75 సంవత్సరాలుగా భారత పార్లమెంట్ వ్యవస్థ వర్ధిల్లుతున్నది అంబేద్కర్ గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ అగ్ర దేశాలు అమెరికా ఇంగ్లాండ్ చైనా లాంటి దేశాలు అంబేద్కర్ కంచు విగ్రహాలు ప్రతిష్టాపించడం జరుగుతుంది 1969 లో 369.1997 లో 160. 2009 నుండి 2014 వరకు 1200 మంది తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానం చేసి బంగారు భవిష్యత్తును రాష్ట్రం కోసం త్యాగం చేయగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు చూపుతో రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారా రాష్ట్రం సిద్ధించినది దేశ ప్రజాస్వామ్య సమగ్రత రాష్ట్ర ఏర్పాటులో అంబేద్కర్ అమరుల పాత్ర ఏర్పాట్లు అంబేద్కర్ మరియు అమరుల పాత్ర మరువలేనిది కావున అంబేద్కర్ విగ్రహం అమరవీరుల స్తూపం తొలగించకుండా చేసి ఆ ప్రాంతాన్ని స్ఫూర్తి కేంద్రాంగా తీర్చిదిద్ది వారి ఆత్మ శాంతి కలిగింప చేయాలని ఈ కృష్ణారెడ్డి మరియు డిప్యూటీ మనోహర్ కరీంనగర్ లో కలిసి విజ్ఞప్తి చేయడం జరిగినది త్వరలోనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని మరియు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కలిసి వారిని కలిసి విజ్ఞప్తి చేయడానికి సిద్ధమవుతున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ ద్య గల సారయ్య సార్ డాక్టర్ ఎద్దులపురం తిరుపతి సార్ హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం తమ్ముడు ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ అంబేద్కర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి చెప్పాలా ప్రకాష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి అంబేద్కర్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండే సుధాకర్ ముప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ దోమ మండల్ ఉన్నతాధికారులతో వివిధ గ్రామాలలో పర్యవేక్షణ

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఉన్నతాధికారులతో స్కూల్లో గవర్నమెంట్ హాస్పిటల్ తనిఖీ చేయడం జరిగింది పిల్లల కావలసిన పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో సక్రమంగావైద్యం అందించాలన్నారు. వివిధ గ్రామపంచాయతీలో వీధిలైట్ల గురించి ప్రతి గ్రామ పంచాయతీలోని మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీకి అన్ని విధాలుగా శానిటైజేషన్ మరియు డ్రైనేజీకి సంబంధించిన అన్ని డెంగ్యూ మలేరియా రాకుండా సరిచూసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందిలను ఉన్నతాధికారులను కోరారు అదేవిధంగా బొంపల్లి గ్రామానికి చేరుకుని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో విద్యార్థులు కావలసిన టాయిలెట్స్ మరియు నోట్ బుక్స్ గురించి అడిగి అన్ని విధాలుగా అందే విధంగా విద్యార్థులకు చూసుకోవాలని పాఠశాల బృందాలను అడిగి తెలుసుకుని విద్యార్థులకు కావలసిన కూర్చోవడానికి సిట్టింగ్ టేబుల్స్ మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో తప్పనిసరిగా ఉండాలని కోరారు. మండల కేంద్రంలో వివిధ గ్రామ పంచాయతీలకు ఉన్నతాధికారులు ముందుండి గ్రామాలకు కావలసిన ప్రతి పనిలోనూ ముందుండి నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు పాల్గొని అన్ని గ్రామాలను సమీక్షించారు..

## ఎకనామిక్స్ అతిథి అధ్యాపక పోస్టుకు ఆహ్వానం...!




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్
టేకుర్తి మోడల్ స్కూల్..!జమ్మికుంట

ఎకనామిక్స్ అతిథ్యాపకునికై దరఖాస్తులు ఆహ్వానం ఇల్లందకుంట మండలం టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఎకనామిక్స్ పి జి టి పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ కే శ్రీధర్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ పోస్టుకు పీజీలో ఎకనామిక్స్ కలిగి బీఈడీ అర్హత ఉన్న అభ్యర్థులు అర్హులు అని ఆయన తెలిపారు ఇందుకోసం అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో సోమవారం పాఠశాలలో నిర్వహించే డెమో కోసం హాజరు కాగలరని ఆయన తెలిపారు అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## హాస్పిటల్ రోగులకు పండ్ల పంపిణి



ఘనంగా కేకేఆర్ జన్మదిన వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియెషన్ జాతీయ అధ్యక్షులు కే కోటేశ్వర్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు ఆపిల్,బత్తాయి,అరటి ,పండ్లు మరియు బ్రేడ్ లు పంపిణి చేశారు,ఇట్టి సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతు విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ మీడియా ద్వార అవినితి పంతం పట్టిన మహా యోధుడు కేకే ఆర్ అని గతంలో టివి ఛానల్స్ అమానుషంగా అప్పటి ఎపి ప్రభుత్వం బ్యాన్ చేసినప్పుడు ఢిల్లీ గద్దె మీద జర్నలిస్ట్ ల హక్కులకై ,మీడియా స్వేచ్ఛ కోసం గర్జించి అప్పటి" ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా"నుండి ఆదేశాలు తీసుకచ్చి ఏపీలో మీడియా పై ఉక్కుపాదాన్ని తనం కలం తో ఎదిరించిన దిరసాలి కేకేఆర్ అని అన్నారు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కడకుంట్ల జగదీశ్వర్ మాట్లాడుతు చిన్న ,మీడియా కేబులు ,పత్రికలను ఒకేతాటిపైకి తెచ్చి జర్నలిస్ట్ సమెక్యత కోసం నిత్యం శ్రమిస్తూ ఉంటారని ,అనేక సేవ చేస్తు పలు రంగాలలో సామజిక సేవకుల సేవలకు పట్టం కట్టి రాష్ట్ర అవార్డు ఇచ్చిన మహోన్నత వ్యక్తి అయన అని మీడియా జర్నలిజంలో నూతన ఒరవడి సృష్టించి సామజిక సమానత్వం పనిచేసే మహా నాయకులూ కేకేఆర్ అని సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో చింతకుంట సాయికుమార్ ,కళ్లెం శ్రీనివాస్ ఇమ్మడి విజయ్,గంట్యాల ప్రవీణ్ ,సయ్యాద్ రసూల్. మహమ్మద్ షాకీర్ ,మహమ్మద్ రషీద్ . సమల్ల మహేష్ ,యాచమనేని కిరణ్ రావు ,పడాల రమేష్ ,తదితరులు పాల్గోన్నారు

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ పట్టణం లోని శివాలయం గుడి పూజారి ఇటీవలే మరణించాడు. ఆయన మరణం తో కుటుంబం వీధిన పడే దీనవస్థ స్థితి లో ఉంది. పూజారి ఉన్నప్పుడు గుడి కి, గుడి లో నివాసం ఉండే భక్తులకు ఎలాంటి డోఖా ఉండేది కాదు. ఎంతో మందిని చేరదీసి వారికి భోజనం, వసతి ఏర్పాటు చేసాడు. కానీ ఇప్పుడు పరిస్థితి దారుణం గా తయారు అయింది. వాళ్లకు గుడి లో భక్తుల వల్ల వచ్చే ఆదాయం తో అరకొర జీవితం గడిపారు.కానీ పూజారి చనిపోయిన రోజు నుండి వారు దుర్భర జీవితం గడుపుతున్నారు. పూజారికి కుమారుడు ఉండేవాడు. ఆయనకు కుమారుడు,కూతురు ఉన్నారు. వారు చిన్న పిల్లలు గతేడాది మరణించడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈరోజు అనుకోకుండా ఒక పాత్రికేయుడు అటుగా వెళ్లడంతో వారి యొక్క దీనస్థితి గురించి తెలిపారు. రాయికల్ పట్టణంలోని ప్రజలు తమకు సేవా భావంతో సాయం చేయాలని గుండెలు పగిలేలా రోదనతో చెప్పారు. ఎవరికి తోచిన సహాయం వారు చేయాలని బాధాతప్త హృదయంతో చెప్పారు. తినడానికి తిండి కనీసం నిత్యవసర సరుకులు కూడా లేవని ఆయనతో వాపోయారు. ఎవరైనా దాతలు సహాయం చేసేది ఉంటే నేరుగా శివాలయం గుడికి వెళ్లి సహాయం చేయవచ్చు.



## పి.హెచ్.సి లలో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు
నంది మేడారం పి.హెచ్.సి ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
ప్రజా గొంతుక పెద్దపల్లి :



పి.హెచ్.సి.లలో ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జనరల్ వార్డ్, లేబర్ రూమ్, ఫార్మసీ, ల్యాబరేటరినీ పరిశీలించిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న వివిధ వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజు నమోదవుతున్న ఔట్ పేషెంట్, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి రోజు జరుగుతున్న ఔట్ పేషెంట్ వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్, ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, చెక్ అప్ 100 శాతం జరిగేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే ఆశా కార్యకర్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా మొదలగు వ్యాధుల చికిత్స నిమిత్తం అవసరమైన మందులు, వ్యాధి పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీజనల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, మేడారం వైద్యాధికారి డాక్టర్ సుష్మీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన త్రాగునీరు సరఫరాకు పకడ్బందీ చర్యలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి :





మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ఫిల్టర్ హౌస్ పరిధిలో జనావాసాలకు నాణ్యమైన త్రాగునీరు సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారంలోని మిషన్ భగీరథ 10 ఎం.ఎల్.డి నీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ధర్మారం 10 ఎం.ఎల్.డి నీటి శుద్ధి కేంద్రం ద్వారా త్రాగునీరు అందుతున్న జనావాసాల వివరాలు, త్రాగు నీటి సరఫరా చర్యలు, నీటి శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షల నిర్వహణ వంటి అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి గ్రామానికి, జనావాసానికి అవసరమైన మేర శుద్ధి చేసిన త్రాగునీరు సరఫరా పకడ్బందీగా జరగాలని అన్నారు. త్రాగునీటి సరఫరా కోసం ఎక్కడైనా అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. గ్రామాలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యత అంశంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజూ గ్రామాలలో సరఫరా చేసే త్రాగునీరు నాణ్యతను ల్యాబ్ లో పరీక్షించి రిపోర్ట్ రికార్డు చేయాలని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేసి, అక్కడ అవసరాల మేర నీరు సరఫరా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంపూర్ణ ఎదుగుదలకు దోహదపడాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి :





ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంపూర్ణ ఎదుగుదలకు మనమంతా దోహదపడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలను, కె.జి.బి.వి., అంగన్వాడి సెంటర్ లను తనిఖీ చేశారు. ధర్మారం మండలంలోని దొంగతుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఖిల వనపర్తి గ్రామంలోని యు.పి ఎస్. పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, బొట్ల వనపర్తి గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, నంది మేడారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ధర్మారంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ ఏకరూప దుస్తులు , పాఠ్య పుస్తకాలు అందాయా, పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయా, ప్రాథమిక విద్యార్థు లకు కనీస విద్యా ప్రమాణాలు ఉన్నాయా అనే అంశాలను కలెక్టర్ ఆరా తీశారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్ రెగ్యులర్ గా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులు, త్రాగునీటి సరఫరా, టాయిలెట్ల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సంపూర్ణ ఎదుగుదలకు పూర్తిస్థాయిలో దోహదపడాలని అన్నారు. విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందే దిశగా ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎక్కడ ప్లాస్టిక్ వాడకం ఉండవద్దని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, టాయిలెట్లను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు.ప్రతిరోజు ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థులు కొంత సమయం లైబ్రరీని వినియోగించుకునేలా షెడ్యూల్ రూపొందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అవసరమైన మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపోందించే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతోపాటు ఎక్కువ మంది విద్యార్థులకు 9.5 జీపిఏ రావాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దొంగతుర్తి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన కలెక్టర్ డైనింగ్ హాల్ శుభ్రంగా ఉంచాలని, వంట గది వైపు ఉన్న ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని సూచించారు. ఖిలా వనపర్తి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ఎదుగుదల వివరాలను ఆరా తీశారు. పోషక లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలని , పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లల ఎత్తు, బరువు, వయసుకు తగ్గట్టు ఉందో లేదో నిరంతరం చెక్ చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ధర్మారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డార్మటరీ, వంట గది, భోజనశాలను, తరగతి గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల విద్యాశాఖ అధికారి, సంబంధిత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గురువులకు ఆప్యాయత తో ఘన సత్కారం.

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




గురువును మించిన దైవం మరొకటి లేదు,గురువులే మాకు విద్యా ప్రదాతలు,మా భవిష్యత్తు కు మార్గ నిర్దేశకులు మీరు లేని లోటు మరువలేనిదని అంటూ..బదిలీ పై వెళ్లిన గురువులకు ఘనంగా వీడ్కోలు పలికారు చిన్నారి విద్యార్థులు.రాయికల్ మండలం రామాజీపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా వీడుకోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన పాఠశాల ఉపాధ్యాయులు అనిత,సుజాత, కల్పన,రాధ లకు పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఘన సత్కారాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ పాఠశాల మాజీ,ఎస్ఎంసి కమిటీ చైర్మన్ వాసరి రవి మాట్లాడుతూ పాఠశాల పురాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని గ్రామంలో ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రారంభానికి ఆజ్యం పోసింది ఈ గురువులేనని అన్నారు.పాఠశాల పై మమకారం,విద్యార్థులపై ఆప్యాయత గ్రామాభివృద్ధిలో పాలుపంచుకునే విధంగా తమ వంతు కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.13 సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థులకు బాల్యం నుండి ఓనమాలు నేర్పించి,విద్యార్థికి విద్య బాటలు వేసిన గురువుల సేవలు ఎంతో విలువైనదని ఆయన అన్నారు.అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు గ్రామానికి విద్యార్థులకు చేసిన సేవలు గురించి వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యా నేర్పిన గురువులు బదిలీపై వెళ్లడంతో కన్నీటితో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయులు వినోద్,సుమలత,నరేష్,జయదేవ్ వర్మ,రమేష్,అఖిల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మైలమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపల గూడెం గ్రామ మచ్చ సహకార సంఘం డైరెక్టర్స్ పేర్కొంపల్లి మొగులయ్య గండి సిద్దయ్య ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మైలమ్మ అమ్మవారికి ఘనంగా బోనాల పండగ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఈ వర్షాకాలంలో బాగ వర్షాలు కురువాలని, పంటలు మంచిగా పండాలని అమ్మవారి యొక్క ఆశీస్సులు గ్రామ ప్రజలపై, రైతులపై ఎల్లప్పుడూ ఉండాలని గ్రామస్తులు అమ్మవారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య,చాపల గూడెం గ్రామ మత్స్య సహకార సంఘం సభ్యులు గ్రామ పెద్దలు గుంటి సాయప్ప, చిట్టెల ఎంకప్ప,గుంటి బిచ్చయ్య, గాదే వెంకటయ్య,గండి భీమయ్య, గుంటి యాదయ్య,గండి ఈశ్వయ్య, గండి వెంకటయ్య,చిట్యాల సత్తయ్య,చిట్యాల హనుమయ్య, కొండ ఆంజనేయులు,గుంటి సాయిలు,ఈ గ్రామ కమిటీ సభ్యులు, రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అందరినీ ఆకట్టుకున్న బస్సులో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ వారి ఆధ్వర్యంలో బస్సులో వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది,ఈ కార్యక్రమంలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసిన సీఈవో మధులాష్ బాబు 10 మంది వారి సభ్యుల బృందం పాల్గొన్నారు, ముఖ్య అతిథులుగా ఐటీడీఏ నుండి ఏ టి డి ఓ నరసింహారావు,ఏ ఎం ఓ రమణయ్య పాల్గొన్నారు,"ఫాలో బస్" సైన్స్ అండ్ టెక్నాలజీ కార్యక్రమ నిర్వహణకు ఆర్థిక సహకారం అందించిన ఎస్ టూ టెక్ కంపెనీ సీఈవో వీర్లపాటి దయాకర్ అందించారు, సైన్స్ అండ్ టెక్నాలజీ సీఈవో మధులాష్ బాబు మాట్లాడుతూ ఈ టెక్నాలజీ విద్యార్థిని, విద్యార్థులకు అవసరమని రాబోయే రోజుల్లో ఉపయోగించే టెక్నాలజీ మేము ఇప్పుడే అందిస్తున్నామని వారన్నారు.ఏ ఆర్. వి ఆర్,ఐ ఓ టి, రోబోటిక్స్,డ్రోన్స్, త్రీడీ ప్రింటింగ్, హెలోగ్రామ్స్, తదితర కంప్యూటర్ టెక్నాలజీకి సంబంధించిన వి ఇప్పుడే మీకు డిస్ప్లేచేసి చూపిస్తున్నామని అన్నారు,పాఠశాల అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన శిశు మందిర్ మధులాష్ బాబు,వారి బృందానికి, దయాకర్ వారి బృందానికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్,కార్యదర్శి గట్టు వెంకటాచారి,కోశాధికారి కుంచాల రాజారాం,ఆవుల సుబ్బారావు,కడాలి నాగరాజు,ప్రధానోపాధ్యారాలు గీత, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు,ప్రదర్శన తిలకించడానికి సెయింట్ పాల్ స్కూల్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యం - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి





స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి - కిషన్ రెడ్డి
కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా ప్రజల తరఫున పోరాడుతూనే ఉండాలి - కిషన్ రెడ్డి
రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నాయకులకు దిశా నిర్దేశం చేసిన కిషన్ రెడ్డి
ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూలై 12 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ లో కేంద్ర మంత్రివర్యులు, రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, బండి సంజయ్ కుమార్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్యవర్గం పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన ఐదు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది అన్నారు దానికి నిదర్శనం ఇటీవల జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీ కి అపూర్వమైన విజయాన్ని అందించారని అలాగే ఐదు నెలల్లో 14% నుంచి 35% శాతానికి బిజెపి ఓటు షేర్ ను పెంచుకున్నట్టు చెప్పారు. ఏ రాష్ట్రంలోనూ ఏ పార్టీకి ఈ స్థాయిలో ఓటు శాతం పెరగలేదన్నారు. కావున త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని గ్రామపంచాయతీ వార్డు సభ్యుల నుండి మున్సిపాలిటీల వరకు అన్ని స్థానాల్లో బిజెపి కైవసం చేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చే దాకా ప్రజల తరఫున పోరాడుతూనే ఉండాలని మరి అదే విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం కేంద్రం నుండి నిధులు తెస్తామని అన్నారు.





## త్రినిటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో పసుపు దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఆనందానికి,శక్తికి ,సృజనాత్మకతకి ప్రతీక అయిన పసుపు రంగుని విద్యార్థినీ విద్యార్థులకు తెలుపుటకై యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లోని త్రినిటీ విద్యాసంస్థ పసుపు దినోత్సవమును నిర్వహించడం జరిగింది త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ వి మంజుల మాట్లాడుతూ పసుపు రంగు యొక్క విశిష్టతను తెలుపుతూ పసుపుని మనం వంటింట్లో రంగుల కాకుండా ఆహార పదార్థాల నిల్వకు రుచికి వాడతారని జంతువులకు కానీ మానవాళికి కానీ గాయాలు తగిలిన ఎడల యాంటీసెప్టిక్ గా వాటిపై పూత పూస్తారని ఈ సాంప్రదాయం (సనాతన సాంప్రదాయం )భారతదేశంలో తరతరాలుగా వస్తుందని ఆధునిక యుగంలో కూడా డెర్మటాలజీకి సంబంధించిన ఆయింట్మెంట్లలో వాడుతున్నారని ఫుడ్ ప్రాసెసింగ్, ప్రిజర్వేటర్ గా వాడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో యూకేజీ పిల్లలకు ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవం జరిగినది గోరింటాకు ఆషాడమాసంలోనే పెట్టుకోవడానికి కారణాలు వివరిస్తూ చేతులకు కాళ్లకు అందంతో పాటు ఆషాడ మాసంలో జరిగే వ్యవసాయ పనులు మట్టిలో చేస్తారు కాబట్టి కీటకాలు ఎర్ర రంగుకు భయపడి పారిపోతాయని కావున అందరు గోరింటాకు పెట్టుకోవాలని సూచించారు పసుపు రంగులో ఉన్న బెలూన్స్ ,అరటి ,మామిడి, జామ ,నిమ్మ బత్తాయి, పైనాపిల్, మంచి గుమ్మడి పండ్లను ,పప్పు ధాన్యాలను ,పసుపు రంగు వంటకాలను ప్రదర్శిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులు వాటి యొక్క ప్రశస్తతను వివరించారు ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో సమన్వయకర్తలు మాలిక్, శివరాణి ,నీరజ, స్వప్న ,అనూష, లక్ష్మీ ప్రియ ,జ్యోతి ,సింధు, ఉమామహేశ్వరి, హారిక ,శిరీష, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## కొత్తగూడెం ఏరియాలోని పర్సనల్ డిపార్ట్మెంట్ రివ్యూ మీటింగ్




ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )జులై 12 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,సింగరేణి కాలరీస్ 2024 జూలై 12 శుక్రవారం న కొత్తగూడెం ఏరియా లోని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న డిపార్ట్మెంట్ సీనియర్ పిఓలు/వెల్ఫేర్ ఆఫీసర్ మరియు సంబంధిత ఉద్యోగులతో కొత్తగూడెం ఏరియా డీజీఎం(పర్సనల్) బి.శివకేశవరావు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ రివ్యూ మీటింగు లో కొత్తగూడెం ఏరియాలో వివిధ మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న ఉద్యోగుల పర్సనల్ ఫైల్ డిజిటలైజేషన్ (స్కానింగ్) మరియు వారి కుటుంబ సభ్యులు పాస్ పోర్ట్ ఫోటోల స్కానింగ్ లను త్వరితగతన పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది అలాగే ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సీఎంపిఎఫ్ ఆన్లైన్ ద్వారా సెటిల్మెంట్ చేస్తున్న క్లెయిమ్స్ లు ఎటువంటి జాప్యం జరగకుండా త్వరితగతిన సెటిల్మెంట్ చేయుట కొరకు కావాల్సిన సలహాలు సూచన లను తెలియజేయడం జరిగింది అలాగే పదవి విరమణ పొందిన ఉద్యోగి యొక్క సీఎంపిఎఫ్ క్లైమ్ ను ప్రతినెల 10వ తారీఖు లోపు పంపించినట్లయితే వారి యొక్క సీఎంపిఎఫ్ క్లైమ్ ను ఎటువంటి జాప్యం లేకుండా సెటిల్మెంట్ చేయవచ్చు అని తెలియజేశారు. ఇట్టి విషయమును నందు ఎటువంటి సహకారాలు కావాలన్నా సీఎంపిఎఫ్ ఆఫీస్ వారు మరియు రీజినల్ కమిషనర్ గారు సహకరిస్తారని తెలియజేశారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు కు అప్లై చేసిన ఉద్యోగస్తుల దరఖాస్తులను పంపించినప్పుడు వారి యొక్క వివరాలు తప్పక తనిఖీ చేసి పంపించాలని అలాగే వారికేమైనా ఛార్జ్ షీట్ ఇచ్చినట్లయితే అవి క్లియర్ చేసి పంపించాలని తెలియజేయడం జరిగింది.

2023 సంవత్సరంలో గైర్హాజరు అయిన ఉద్యోగులస్తులకు ఇచ్చిన ఛార్జ్ షీట్ లను సకాలంలో పూర్తి పూర్తిచేయాలని అలాగే పెండింగ్ లో ఉన్న ఏమైనా ఛార్జ్ షీట్స్ ఉన్నట్లయితే వాటిని కూడా పూర్తి చేయాలని కంపెనీ సిక్ లిస్ట్ లో ఉన్న వారిని వివరాలను అప్డేట్ చేసుకోవాలని తెలియజేశారు.

కాంట్రాక్ట్ వర్కర్స్ కు మెడికల్ స్క్రీనింగ్ పరీక్షల వివరాలను అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మిగిలిన కాంట్రాక్ట్ వర్కర్స్ కు కూడా స్క్రీనింగ్ టెస్ట్ చేయవలసిందిగా తెలియజేశారు.

అలాగే హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు అధికారులతో సంప్రదించి కాంటాక్ట్ ఉద్యోగులకు కూడా ఇన్సూరెన్స్ కవరేజ్ ఇస్తున్నందున ప్రతి కాంటాక్ట్ వర్కర్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ నందు ఖాతా తీసుకోవాలని దానివల్ల జరుగు ప్రయోజనాలను వివరించాలని తెలియజేశారు.

అలాగే కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగస్తులను డిపెండెంట్ ఉద్యోగం నందు కానీ ప్రమోషన్ ఇంక్రిమెంట్ లలో కానీ ఏమైనా పెండింగ్ ఉన్నట్లయితే వాటిని కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ సంప్రదించి వాటిని క్లియర్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) తో పాటు డివైపిఎం. జికేఓసి ఎం.శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓలు ఎం మురళి, కే దేవదాస్, విజయ సందీప్, వి.అజయ్, జి.సంఘమిత్ర మరియు వివిధ విభాగాల సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య రంగ సమస్యలు పరిష్కరించాలి విద్యార్థులపై చిన్న చూపును వీడాలి...

- ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్
ప్రజా గొంతుక పెద్దపల్లి



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని వందల మంది విద్యార్థులతో ముట్టడించి ధర్న నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ లుమాట్లడతూ గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరం అవుతాయి.కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి. 2019- 2020 - 800 కోట్లు, 2020-2021 -2356 కోట్లు,2021-2022 - 2100.43 కోట్లు, 2022-2023 - 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయి.ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. ఉన్నత చదువులకు వెళ్ళాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫీకెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొంది. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు మరియు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాల నూతన భవనం లేక అరకురా ఇబ్బందులతో విద్యార్థులు చదువులను కొనసాగిస్తున్నారు వెంటనే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని కేటాయించాలని మరియు అదే విధంగా జిల్లా వ్యాప్తంగా వసతి గృహాల్లో మరియు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి పాఠశాలల్లో స్కావెంజర్లను రాష్ట్రవ్యాప్తంగా టీచర్ పోస్టులను భర్తీ చేయాలని వారు తెలియజేశారు విద్యా రంగ సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఆందోళన కార్యక్రమాలకు వారు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నాగుల శివ , గద్దల సిద్దార్థ్, నాయకుల రోషన్, రాజు, నితిన్ ,అరవింద్, హరినాథ్, మణికంఠ ,సాయి, అఖిల్, వర్ధన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఓయూలో పోలీసుల ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నాం



## టీజేయు మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి

ఆత్మకూర్(ఎం)ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ

హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును దారుణమని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆత్మకూర్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు అన్నారు,విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి, వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టిజేయు మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టీజేయు మండల ఉపాధ్యక్షుడు ఎస్కే అజీజ్, టీజేయు మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్,టీజేయు మండల సహాయ కార్యదర్శి బాలగంగాధర్,టీజేయు కోశాధికారి కట్టెకోల రమేష్,మహిళా సభ్యురాలు సుమలత,గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు ఇచ్చిన అభయ హస్తం హామీలను అమలు పరచాలి

### ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఏ, లో చేర్చాలి

### ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాధర బోయిన యాదగిరి

### ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈదుల యాదగిరి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏ లోకి తీసుకురావాలని ముదిరాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాధర బోయిన యాదగిరి ముదిరాజ్, సూర్యాపేట జిల్లా ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు ఈదుల యాదగిరి ముదిరాజ్ డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ముదిరాజుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈదుల యాదగిరి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈనెల 15 నుండి 20వ తారీకు వరకు తెలంగాణలో ఉన్నటువంటి అన్ని మండల కేంద్రాల్లో వినతి పత్రాలు అందజేయాలని కోరారు. అదేవిధంగా ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏ వరకు మార్చాలని ప్రత్యేక డిమాండ్ తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులకు గ్రామాల్లో ఉన్నటువంటి చెరువులో కుంటలపై ముదిరాజులకు బెస్త వారికి సంపూర్ణ హక్కులు కల్పించాలని మచ్చ పారిశ్రామిక అభివృద్ధికి 70 శాతం సబ్సిడీతో కూడినటువంటి పథకాలను మత్స్య పారిశ్రామిక సబ్సిడీ 1000 కోట్లు ముదిరాజులకు నిధులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా, 50 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజ్ కు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు అభయస్తం కింద ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యామిని వీరయ్య, జిల్లా నాయకులు ఆకుల లవకుశ, సూర్యాపేట టౌన్ మత్స్య పారిశ్రామిక శాఖ చైర్మన్ సారగండ్ల కోటయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు సారగండ్ల సురేష్, ముదిరాజ్ సంఘం టౌన్ మహిళా అధ్యక్షురాలు సారగండ్ల వెంకటమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల శంకర్,ఆత్మకూరు మండలం అధ్యక్షులు వీరభద్రం, పాలకవీడు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు చెన్నబోయిన నరసయ్య, నేరేడుచర్ల మండల అధ్యక్షులు బుచ్చిబాబు, ముదిరాజ్ సంఘం నాయకులు గంగారబోయిన శ్రీను, కోలా కరుణాకర్, నల్ల మేకల వెంకన్న, పోలబోయిన సైదులు, భాష బోయిన మల్లయ్య,నాశ బోయిన వెంకటేష్ ముదిరాజ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో అడ్డాలు ఎవరికోసం? ప్రజలక ! స్వార్థానిక?

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )జులై 12/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ లోని ఆటో అడ్డాలు వ్యక్తుల ప్రయోజనం కోసమేనా?లి స్థాయికి మించి పంచాయతీలు నిర్వహించడం

అది కేవలం వ్యక్తుల ప్రయోజనం కోసమే తప్ప వ్యవస్థ ప్రయోజనాల కోసం కాదని వీరి అతి పొగడలు, వీరు చేస్తున్న పంచాయతీల వల్ల ప్రాణాలే పోతున్నాయి, ఇటీవల గౌతమ్ పూర్ లో ఆటో డ్రైవర్ను మరొక ఆటో డ్రైవర్ కత్తితో దాడి చేయడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పాఠకులకు విధితమే ఆటో స్టాండ్ అడ్డాల పేరుతో కొందరు జమ స్థాయికి మించి పనులు చేయడంతో ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి గౌతమ్ పూర్ లో గతంలో ఇద్దరు ఆటో డ్రైవర్ల మధ్య వివాదం నెలకొన్నప్పుడు వీరు విషయాన్ని పోలీసులకు చెప్పకుండా సొంతగా పంచాయతీలు నిర్వహించడం వల్ల ఆ వివాదం ముదిరి ఒకరి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది అడ్డాల పేరుతో మీరు చెప్పిందే వేదం చేసిందే శాసనం అన్నట్లు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ అడ్డాలను తొలగించాలని గతంలో కాలనీవాసులు ఆందోళన చేశారు గ్రీవెన్స్ లో కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు, అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు అప్పటి డిటిఓ సమక్షంలోనే ఆటో డ్రైవర్లు కొట్టుకోవడం కోసం మెరుపు అయినా ఇప్పటివరకు ఈ ప్రాంతంలో వారు ఏది చేసినా అది చెల్లుతుంది సీరియల్ ల పేరుతో ప్రయాణికులను ఇబ్బంది గురి చేస్తున్నారు, అన్ని తెలిసి పోలీసు యంత్రాంగం ఇతర విభాగాల అధికారుల ఉదాసీనత వైఖరి తో ఆటో డ్రైవర్ ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. వాళ్ల పిల్లలు అనాథలుగా మారిపోయారు ఇప్పటికైనా అధికారులు వీరిపైన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు సభ్యత్వం, సీరియల్ ల పేరు మీద వసుల్లాకార్మిక ప్రాంతమైన రుద్రంపూర్, గౌతమ్ పూర్ ప్రాంతాల నుండి అవసరాల కోసం కార్మికులు వారి కుటుంబ సభ్యులు ప్రైవేటు ఉద్యోగస్తులు మహిళలు విద్యార్థులు కొత్తగూడెం వెళ్లాలంటే ఆటోలో శరణ్యం దీన్ని ఆశగా భావించి ఇక్కడ కొందరు వ్యక్తులు కలిసి ఒక్కో ఆటోడ్రైవర్ నెలకి సభ్యత్వం కోసం వంద రూపాయలు, ఆటో సీరియల్ కోసం రోజుకి 30 రూపాయలు చెల్లించాల్సిందే, ఈ ఆటో స్టాండ్ అడ్డాలకు రిజిస్ట్రేషన్ కూడా లేకపోవడం గమనార్హం వసూలు చేస్తున్న పైసలకు ఆడిటింగ్ లేదు లెక్కపత్రం లేదు వీటితో జలసాలు చేస్తారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

ఈ ప్రాంతం నుండి కొత్తగూడెం వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు గతంలో నడిచేవి నష్టాల పేరుతో ఆర్టీసీ అధికారులు బస్సులను తీసివేయడంతో ఆటో డ్రైవర్ల ఆధిపత్యం పెరిగిపోయింది సీరియల్ పేరు మీద మీరు చేస్తున్న చర్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, 3o1 నిబంధన ఉన్నప్పటికీ అది ఎక్కడ కూడా కనిపించదు ఆటో నిండే వరకు ప్రయాణికులు వేచి ఉండవలసిందే, సాయంత్రం వేళల్లో అయితే ప్రయాణికుల ఇబ్బందులు అంతా ఇంతా కావు ఇక్కడ ఉన్నవారు ఏడింటికే ఆటోలను బందు చేసుకొని ఇంట్లో పడుకుంటారు వేరే ప్రాంత ఆటో వాళ్ళు ఇక్కడికి రారు, రాత్రి వేళల్లో హైదరాబాదు ఇతర సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లేవారు రైలు ఆశ్రయిస్తూ ఉంటారు ఆ సమయంలో ఒక్క ఆటో కూడా అందుబాటులో ఉండదు. వారు నిర్ణయించిందే చార్జిగతంలో రుద్రంపూర్ గౌతమ్ పూర్ నుండి కొత్తగూడెం కు వెళ్లాలంటే ఇరవై రూపాయలు వసూలు చేసేవారు కరోనా నేపథ్యంలో సామాజిక దూరం పాటించాలని లో సుగు వాడుకొని ముగ్గురుని కూర్చుండ పెట్టుకుంటామని చెప్పి 30 రూపాయలు చేశారు కానీ ఇప్పటికీ ఆటోలో చాలామంది ఏడుగురు ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు, ఇదేం పద్ధతిని అడిగే ప్రజా ప్రతినిధులు , అధికారం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజల కోరుతున్నారు.



# సారూ... మీ సేవలు మరువలేనివి

### గురువులకు ఆప్యాయతతో సన్మానం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన,బడిలోకి కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి హబీబ్ హమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గురువును మించిన దైవం మరొకటి లేదు,గురువులే మాకు విద్యా ప్రదాతలు,మా భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు మీరు లేని లోటు మరువలేనిదని అంటూ..బదిలీపై వెళ్లిన గురువులకు ఘనంగా వీడ్కోలు పలికారు.ఎస్ఎంసి కమిటీ చైర్మన్ గాదె లక్ష్మి మహిపాల్, మాట్లాడుతూ పాఠశాల పురాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని గ్రామంలో ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రారంభానికి ఆజ్యం పోసింది ఈ గురువులేనని అన్నారు.పాఠశాలపై మమకారం,విద్యార్థులపై ఆప్యాయత గ్రామాభివృద్ధిలో పాలుపంచుకునే విధంగా తమ వంతు కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్యార్థులకు బాల్యం నుండి ఓనమాలు నేర్పించి,విద్యార్థికి విద్య బాటలు వేసిన గురువుల సేవలు ఎంతో విలువైనదని ఆయన అన్నారు.అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు గ్రామానికి విద్యార్థులకు చేసిన సేవలు గురించి వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యా నేర్పిన గురువులు బదిలీపై వెళ్లడంతో కన్నీటితో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చందర్,మంజుల, సీఆర్పీ మహిపాల్,మిగతా అధ్యాపక బృందం మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పరీక్ష సామాగ్రి పంపిణీ...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరడ మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జెడ్ పి హెచ్ ఎస్ పరడ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు ఓరుగంటి శ్రీనివాసు'లు సొంత ఖర్చులతోసుమారు 18 వేల రూపాయల విలువగల నోట్ బుక్స్ ,పరీక్ష అట్టాలు ,పెన్నులు, పెన్సిల్లు మరియు మధ్యాహ్న భోజన ప్లేట్లు, మరియు అంగన్వాడి కేంద్రమునకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారమైన పప్పు దినుసులు ఉడికించుటకు గాను మూడు వేల రూపాయల విలువగల ప్రెషర్ కుక్కర్ బహుకరించారు. సొంత ఖర్చులతో విద్యార్థుల అవసరాలు తీరుస్తూ %గ్రామా% పరడ పాఠశాల స్థితిగతులను మారుస్తూ నిర్వీర్యం అయిపోయింది అని అనుకున్న స్థాయి నుండి తిరిగి పాఠశాలకు పునరుత్తేజం కలిగించి పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచినందుకు గాను గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు





# జూలై 14 నా ఎన్పి ఆర్డి మహాసభలను జయప్రదం చేద్దాం.

షాద్ నగర్ బుగ్గ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జులై 14 నా ఉదయం 10 గంటలకు చేరుకోవాలని విజ్ఞప్తి.దివ్యాంగులందరూ తరలిరావాలని రంగారెడ్డి జిల్లా కమిటీ పిలుపు.

ప్రజా గొంతుక /జులై 12(రంగా రెడ్డి జిల్లా బ్యూరో



వికలాంగుల జాతీయ హక్కుల వేదిక రంగారెడ్డి జిల్లా 3 వ మహాసభలను జయప్రదం చేయాలని రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి ఫంక్షన్ హాలో జులై 14 న ఎన్పి ఆర్డి మహాసభలు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వికలాంగుల పలు సమస్యలు పెన్షన్ పెంపు, బ్యాక్ లాక్ పోస్టులు, దివ్యాంగుల పరికరాలు, కార్పొరేషన్ రుణాలు, గృహాలు, విద్య, ప్రమాద బీమా, వంటి వాటిపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు చర్చలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులందరూ షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే మహాసభలకు 10 గంటల సకాలంలో చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

వలిగొండ జూలై 12 ప్రజా గొంతుక ప్రతినిధి

ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన.వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన చేగూరి శ్రీనివాస్ (45) ఇతనికి అరుణతో వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె ఇద్దరు కుమారులు కలరు. కుమార్తె సోనీ వివాహానికి శ్రీనివాస్ 5 లక్షలు అప్పు చేశారు. చేసిన అప్పులు తీర్చలేక బాధతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి చీరతో శ్రీనివాస్ ఉరి వేసుకుని మరణించాడు మరణం పై ఎలాంటి అనుమానం లేదని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై డి మహేందర్ తెలిపారు

# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి...



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి :

మహిళలకు అందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రామగుండం కార్పొరేషన్ పారిశుధ్య మహిళా కార్మికులకు, అంగన్వాడీ టీచర్స్ కు సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన వంద రోజుల అక్టీవిటీస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు కల్పిస్తున్న పథకాలు, వాటిని పొందాల్సిన పద్ధతులను వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలైన భేటీ బచావో, భేటీ పడావో పథకం ద్వారా ఆడపిల్లల భద్రత, సంరక్షణ పట్ల అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181 కు కాల్ చేయాలనీ, ఛైల్డ్ కేర్ కోసం 1098 కు కాల్ చేయాలనీ సూచించారు. ఆడపిల్లల పట్ల వివక్షత చూపించకూడదని, వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అందుకు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవ్వరైనా సైబర్ క్రైమ్ కు గురైనప్పుడు 1930 కి వెంటనే కాల్ చేసి మీ డబ్బును సురక్షితంగా తిరిగి పొందే అవకాశం ఉంటుందని సూచించారు. మహిళలు ఏదైనా ఆకతాయిల వేధింపులకు గురైతే 63039 23700 కి కాల్ చేసి షీ టీమ్స్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.రామగుండం కార్పొరేషన్ ను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు భాద్యతగా పనిచేయాలని, పారిశుధ్య కార్మికులు ఖచ్చితంగా ఉదయం 5 గంటలకు డ్యూటీకి రావాలని ఆదేశించారు.పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం కో-ఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మహిళల్లో అవగాహన లేకపోవడం మూలంగా పథకాల ద్వారా లబ్ధి పొందలేకపోతున్నారని, మహిళల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించేలా ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రౌఫ్ ఖాన్, కార్పొరేషన్ కమీషనర్ శ్రీకాంత్, షీ టీమ్ ఎస్. ఐ. రాజేంద్రప్రసాద్, డిస్ట్రిక్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం.శ్రీనివాస్, సి.డి.పి. ఓ . స్వరూపరాణి, జెండర్ స్పెషలిస్ట్ సి.హెచ్. స్వప్న, ఫైనాన్స్ లిటరసీ ఎస్. సంధ్యారాణి, పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం సాగుకు సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉంచాలి...




జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి :

వానాకాలం సాగులో రైతులకు అవసరమైన మేర సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారంలోని బాలాజీ ట్రేడర్స్ గోదాం, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేశారు. వానకాలం సాగు కోసం అవసరమయ్యే ఎరువుల వివరాలు, మన దగ్గర అందుబాటులో ఉన్న స్టాక్, పెండింగ్ ధరణి సమస్యలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వానాకాలం సాగులో రైతులకు అవసరమైన మేర ఎరువులు అందుబాటులో ఉండాలని, సంబంధిత అధికారులు అందుబాటులో ఉన్న స్టాక్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఎక్కడ ఎరువుల కొరత రాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు పరిశీలించిన కలెక్టర్ వాటిని త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన కేంద్రం ద్వారా గ్యారెంటీ పథకాల కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులు ఎవరైనా పథకం రాని పక్షంలో తమ దరఖాస్తును ఎడిట్ చేసే సౌకర్యం ఉందని దీనిని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మీ కొండంత వరం



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రములో రైతు వేదిక ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినకల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మీ కొండంత వరం అని కొనియాడారు.కుల్కచర్ల మండలంలో 140 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం పేదింటి ఆడపడుచులకు ఒక లక్ష1,16 రూపాయలు అందించడం గొప్ప వరమని అన్నారు.రాబోయే రోజుల్లో 1,00116 రూపాయలతో పాటు తొలం బంగారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిచంద్ర, డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,కార్యదర్శి గోపాల్ నాయక్,తహసీల్దార్ మురళీధర్,మాజీ ఎంపీటీసీ ఆనందం, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి స్వామి,మాజీ అధ్యక్షులు,కార్యదర్శులు,మాజీ ఎంపీటీసీలు, గ్రామ మాజీ సర్పంచులు,మాజీ వార్డ్ మెంబర్లు పార్టీ కార్యకర్తలు,నాయకులు,లబ్ది దారులు, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర హెూం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్

మర్యాద పూర్వకంగా కలిసిన షా ద్ నగర్ సంస్కార భారతి సభ్యులు

ప్రజా గొంతుక /జులై 12/రంగా రెడ్డి జిల్లా బ్యూరో





సంస్కార భారతి ,నవ కళా భారతి షా ద్ నగర్ వారు కేంద్ర సహాయ హెూం మినిస్టర్ బండి సంజయ్ ని ఈ రోజు మల్లికా గార్డెన్ శంషాబాద్ నందు మర్యాద పూర్వకంగా కలిసి జూలై 20,21,వ తేదీలలో షాద్ నగర్ లో తెలంగాణ లో మొదటిసారిగా నిర్వహించే జాతీయ బాలల బహు భాషా నాటకోత్సవాలు 2024,గురించి వివరించి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్య క్రమాలను తిలకించి చిన్నారులకు ఆశీస్సులందించి బాల కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. వారు అందుకు సానుకూలంగా స్పందించి కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బి.జే.పి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి బి.జే.పి. సభ్యులు అశోక్, సంస్కార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.వీ.రంగయ్య సభ్యులు సింగారం శ్రీనివాస్ హాజిపల్లి మాజీ సర్పంచ్ ,సంస్థ ప్రధాన కార్యదర్శి రవీందర్ శివ ఉపాధ్యక్షులు వడ్ల రమేష్ చారీ గారలు పాల్గొన్నారు.

# గ్రూప్-1 మెయిన్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు సమర్పించాలి...

బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

గ్రూప్-1 మెయిన్స్ కు ఎంపికైన బి.సి. అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పెద్దపల్లి జిల్లా అభివృద్ధి అధికారి రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఔత్సాహికులు తమ దరఖాస్తులను వెబ్ సైట్ %ఇఇఫ్.స్త్రఎఆర్బఎఎఇఅతీఎశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% లో ఈ నెల 19వ తేదీ వరకు దరఖాస్తు సమర్పించాలని, 75 రోజుల పాటు నిర్వహించే శిక్షణ ఈ నెల 22న మొదలవుతుందని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం 5 లక్ష లోపు ఉండాలనీ, ఎంపికైన వారికి శిక్షణ కాలంలో నెలకు 5 వేల రూపాయలు ఉపకార వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ హైదరాబాద్ సైదాబాద్ లోని టీజీ బీసీ స్టడీ సర్కిల్ (రోడ్ నం:8, లక్ష్మీనగర్), అలాగే ఖమ్మంలోని టీజీ బీసీ స్టడీ సర్కిల్ లలో అందజేయ నున్నట్లు, మరింత సమాచారం కోసం 040-24071188 నంబర్ నందు సంప్రదించాలని రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం లో విద్యను అందించాలి



విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలిజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

ప్రజా గొంతుక జూలై 12 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



సంపూర్ణత అభియాన్ లో భాగంగా శుక్రవారం ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయం ను శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు.ముందుగా జూనియర్ కళాశాల పరిసరాలను,భవనాన్ని పరిశీలించి,కళాశాల ఆవరణ లో గడ్డి మరియు పిచ్చి మొక్కలు ఉండటం గమనించి,కళాశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచాలని గడ్డి మరియు పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు.కళాశాల భవనం మరియు విద్యుదీకరణ పనులు,మంచినీటి సౌకర్యం,తరగతి గదుల ఫ్లోరింగ్,తలుపులు,రంగులు మరియు తదితర అన్ని మౌలికలు సదుపాయాలు కల్పించడానికి కావలసిన ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావుని ఆదేశించారు.కళాశాల ఆవరణలో వాలీబాల్,షటిల్ కోర్టులు,వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మరియు విశాలమైన ఆవరణంలో మునగ,చింత,ఉసిరి,వెలగ మరియు కరివేపాకు చెట్లను నాటాలని సూచించారు.విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణం లో విద్యనభ్యసించడానికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.కళాశాల ఆవరణలో ఉన్న కోణా కార్పస్ చెట్లను తొలగించాలని ఆదేశించారు.కళాశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు ఒకేషనల్ తరగతులలో కావలసిన పరికరాలు అమర్చి తగిన శిక్షణ ఇవ్వవలసిందిగా ఆదేశించారు.అనంతరం ములకలపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను పరిశీలించారు.కళాశాల విద్యార్థినిలతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న ఆహారం మరియు మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.కళాశాలలోని మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు.సెకండ్ ఇయర్ ఎం పి హెచ్ ఎస్ తరగతిగదిలో కలెక్టర్ వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ నర్సింగ్ కోర్సు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా,దేశ వ్యాప్తంగా ఉపాధి దొరుకుతుందని,ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థిని లు శ్రద్ధగా విద్యనభ్యసించాలని సూచించారు.మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్స్ లో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించిన పి సౌమ్య అనే విద్యార్థినిని ఎం అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,సిపిఓ శ్రీనివాసరావు,పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాసరావు,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ,ములకలపల్లి తాసిల్దార్ పుల్లారావు,ఎండిఓ భారతి,ఎంఈఓ శ్రీరామ్ మూర్తి,కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సక్కుబాయి మరియు కేజీవీబీ అధికారి అన్నామని తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ...







జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి
దోమల నివారణకు రెగ్యులర్ గా ఫాగింగ్ చేపట్టాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి :

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల వ్యాప్తినీ అడ్డుకట్ట వేయవచ్చని, పారిశుధ్య నిర్వహణను అత్యధిక ప్రాధాన్యతతో స్థానిక సంస్థలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు నమోదు కావడానికి గల కారణాలు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో చేపట్టిన చర్యలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధర్మారం మండలం పత్తిపాక, సుల్తానాబాద్ మండలంలోని కొత్తూరులో డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన డెంగ్యూ కేసుల నివారణ చర్యలకు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. డెంగ్యూ కేసులు గుర్తించిన ఇంటి పరిసర ప్రాంతాల్లో వెంటనే ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ఉంటే ఎక్కువ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పారిశుధ్య పనులు ఆశించిన స్థాయిలో జరగటం లేదని, అనేక ప్రాంతాల్లో రోడ్డుపై నీరు నిల్వ ఉండటంగమనించామని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఫాగింగ్ రెగ్యులర్ గా చేయాలని, వర్షం పడిన తర్వాత నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పారిశుధ్య నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించాలని, నీరు నిల్వ ఉండటం ద్వారా దోమలు పెరిగి వ్యాధిగ్రస్తులు అవుతారనే అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లతో సమన్వయం చేసుకొని ప్రజలకు పారిశుధ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో, పట్టణాలలో నీరు నిల్వ అధికంగా ఉండే వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు ప్రతి రోజు నిర్వహించే నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని, ముఖ్యంగా టెయిల్ ఎండ్ ప్రాంతాలలో సరఫరా చేసే నీటిని తప్పనిసరిగా పరీక్షించాలని కలెక్టర్ సూచించారు. మండలాల పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్ లను నేరుగా తనిఖీ చేసి పరిసరాలు పరిశుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, వంట చేసే ప్రాంతాలలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి వివరించాలని, ఫుడ్ పాయిజనింగ్, సీజనల్ వ్యాధులు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మండల పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలలో వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో ఉదయం 7 గంటలకు పర్యటిస్తూ డ్రై డే నిర్వహించా లని, కనీసం 50 శాతం ఆ రోజు కవర్ చేయాలని ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం, మొదలగు సిబ్బంది పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్లాస్టిక్, చెత్త అధికంగా ఉండటానికి వీలు లేదని, జిల్లాలో ఉన్న డ్రైయిన్ లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. సెగ్రిగేషన్ షెడ్ పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకుని రావాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులను సూచించారు. జిల్లాలో ఉన్న ట్రాక్టర్, ట్రై సైకిళ్ళు, ఇతర వాహనాల ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షిస్తూ, గ్రామాలలో మొక్కల పెంపకం లక్ష్యాలు, ఎక్కడ నాటుతున్నారు, అవెన్యూ ప్లాంటేషన్ మొక్కల లెక్క పక్కాగా ఉండాలని, అవెన్యూ ప్లాంటేషన్ లో మీటర్నర కంటే ఎత్తైన మొక్కలను ప్లాంటేషన్ చేయాలని అన్నారు. ప్రతి మండలంలో 2 నుంచి 5 ఎకరాల ఓపెన్ స్థలాలలో మొక్కలు నాటాలని, మొక్కలు నాటే ముందు, ఆ మొక్కలు నాటిన తర్వాత ఫోటోలు తీయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్, ఎంపిడీఓలు, ప్రత్యేక అధికారులు, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన మాజీ మావోయిస్టు నేతలు.

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ :

కరీంనగర్ రూరల్ పోలీసులు 2008లో నమోదు చేసిన క్రిమినల్ కేసులో నిందితులుగా ఉన్న ఐదుగురు మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ మెజిస్ట్రేట్ కోర్టుమందు హాజరైనారు.2008లో ప్రభుత్వాన్ని కూలదోసే కుట్ర పన్నారని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 1/2008 గా 32 మంది అప్పటి మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులపై కుట్ర కేసు నమోదు చేశారు. ఈ కేసులో మొదటి ముద్దాయిగా మల్ల రాజిరెడ్డి తో పాటు ప్రమోద్ మిశ్రా, కోబాడ్ గాంధీ, జైస్వాల్ సింగ్,వారణాసి సుబ్రహ్మణ్యం , అమిత్ బాగ్చి, అఖిలేష్ జాదవ్, బచ్చు ప్రసాద్ సింగ్ లతో పాటు జెన్ను ముఖర్జీలు అరెస్టై వివిధ జైల్లలో ఉండగా 2009, 2010లలో వారిని వీటివారింటిపై తీసుకొని వచ్చి ఇక్కడి కోర్టులో హాజరు పరిచారు. తదుపరి అప్పటినుండి ఎవరు కోర్టుకు హాజరు కావడం లేదు. తిరిగి నేడు అమిత్ బాక్షిని ఝూర?ండ్ రాంచి జైల్లో ఉండగా కోర్టు ఆదేశాలపై ఎస్కార్ట్ తో తీసుకొని వచ్చి హాజరు పరిచారు. బెయిల్ లభించి బయట ఉన్న కోబాడ్ గాంధీ,వారణాసి సుబ్రహ్మణ్యం, బచ్చు ప్రసాద్ సింగ్ లు నేరుగా కోర్టుకు హాజరయ్యారు. అఖిలేష్ జాదవ్ జైల్లో ఉండగా అతన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు. ఈకేసును పై కోర్టుకు బదిలీ చేయనుండగా పై కోర్టు నుండి సమన్ జారీ చేసినప్పుడు ఆయా కోర్టుకు వీరు హాజరు కావాల్సి ఉంటుంది. తెలిపారు

## కేజీబీవీ కళాశాల సీఈసీలో మిగిలిన 10 ఖాళీలకు దరఖాస్తుల స్వీకరణ

స్పెషల్ అధికారి దేవి కిషన్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 10వ, తరగతి పాసైన బాలికలు ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు సీఈసీలో మిగిలిన 10 ఖాళీలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామని కళాశాల ప్రత్యేక అధికారి దేవి కిషన్ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికలు, అనాధలు, బడి మానేసి ఉన్న బాలికలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, వలస కార్మికులకు సంబంధించిన పిల్లలు చదువుకోవడానికి అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.ముఖ్యంగా మార్చిలో పదవ తరగతి పాసైన బాలికలు 2024 - 25 అకాడమీకి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో సీఈసీలో మిగిలిన 10 ఖాళీలకు మాత్రమే ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.మా కళాశాలలో ప్రవేశాల కొరకు సంప్రదించవలసిన చరవాణి : 9550335857.

## చెట్లు లేకుంటే మానవ మనుగడ లేదు



పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు
మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: చెట్లు లేకుంటె మానవ మనుగడ లేదని, చెట్లు లేకపోవడం వలన వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు రోడ్డుకు ఇరుపక్కల చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మానస పుత్రకైన హరితహారం కార్యక్రమం సూర్యాపేట పట్టణంలో విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో మరియు పట్టణంలో అత్యధికమైన చెట్లను నాటి ప్రకృతిని పచ్చదనంగా చేసిన ఘనత మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ వారి ఇంటి ముందు మొక్కను నాటి దాన్ని కాపాడుతూ ఇంటి చుట్టుపక్కల ఉన్న మొక్కలు కూడా కాపాడుకొని మనకు కావాల్సిన గాలిని నీరుని పొందే విధంగా మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, స్థానిక కౌన్సిలర్ వెలుగు వెంకన్న, ఆప్షన్ నెంబర్ వెంపటి సురేష్, ఇఇ జీడికే ప్రసాద్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, ఎఫ్ ఆర్ ఓ వసుంధర, టి ఎస్ ఎం శ్వేత, సి ఓ సువర్ణ, ఆర్పీలు, సానిటేషన్ సిబ్బంది, నర్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి.హెచ్.సి లలో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలి...



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్
సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు
దోమ పి.హెచ్.సి ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

పి.హెచ్.సి.లలో ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జనరల్ వార్డ్, లేబర్ రూమ్, ఫార్మసీ, ల్యాబరేటరినీ పరిశీలించిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న వివిధ వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజు నమోదవుతున్న ఔట్ పేషెంట్, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి రోజు జరుగుతున్న ఔట్ పేషెంట్ వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్, ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, చెక్ అప్ 100 శాతం జరిగేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే ఆశా కార్యకర్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా మొదలగు వ్యాధుల చికిత్స నిమిత్తం అవసరమైన మందులు, వ్యాధి పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట , వివిధ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా పాలసీని సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ వి రాజేశ్వరరావు
ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

యూనియన్ బ్యాంక్ మరియు ఎల్ఐసి సంస్థలు కలిసి చేసే టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కును ఇటీవల నేలకొండపల్లి గ్రామ నివాసి వడదెబ్బతో మృతి చెందిన గంగిరెద్దులు ఆడిస్తూ జీవన కొనసాగించే మాదాసి వెంకయ్య భార్య అగు మదాసి విరమ్మ 10 లక్షలు చెక్కును అందజేశారు.యూనియన్ బ్యాంక్ మేనేజర్ వి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు యూనియన్ బ్యాంక్ ఎల్ఐసి సంస్థలు కలిసి టార్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తుంది ఇందుకుగాను 60 సంవత్సరాల వరకు ఆడ, మగ, పేద అంటూ తేడా లేకుండా ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉన్న హమాలి, భవన నిర్మాణం కార్మికులు, ఇండ్లలో పని చేస్తూ జీవనం కొనసాగించేవారు, షాపులో గుమ్మస్తాలుగా పనిచేసే వాళ్ళు, ఆటో ట్రాక్టర్ లారీ డ్రైవర్లుగా జీవించే, తదితర పేద వర్గాలకు సంబంధించిన ప్రజలు సంవత్సరానికి 1550 రూపాయలు చెల్లిస్తే సహజ మరణానికి 10 లక్షల రూపాయలు అదేవిధంగా 70 సంవత్సరాల వరకు గలవాళ్ళకి సంవత్సరానికి 306 ప్రీమియం తెలిస్తే యాక్సిడెంట్ గా మృతి చెందితే 30 లక్షల పాలసీగా చెల్లిస్తోంది.కావున ప్రజలు ఇట్లాంటి పాలసీలని సద్విని చేసుకొని వాళ్ళ కుటుంబాల్లో మెరుగైన జీవితాన్ని మెరుగుపరచుకోవాలని ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అధికారులు వంగవేటి లక్ష్మణ్ కుమార్, శ్రీకాంత్ వాసు రామకృష్ణ సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.550 రూపాయలు చెల్లిస్తే సహజ మరణానికి 10 లక్షల రూపాయలు అదేవిధంగా 70 సంవత్సరాల వరకు గలవాళ్ళకి సంవత్సరానికి 306 ప్రీమియం తెలిస్తే యాక్సిడెంట్ గా మృతి చెందితే 30 లక్షల పాలసీగా చెల్లిస్తోంది.కావున ప్రజలు ఇట్లాంటి పాలసీలని సద్విని చేసుకొని వాళ్ళ కుటుంబాల్లో మెరుగైన జీవితాన్ని మెరుగుపరచుకోవాలని ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అధికారులు వంగవేటి లక్ష్మణ్ కుమార్, శ్రీకాంత్ వాసు రామకృష్ణ సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి జ్ఞాపకశక్తిలో దిట్ట అవార్డు



ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ దివ్యమూర్తికి జులై 11వ తేదీన కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులో జ్ఞాపకశక్తిలోదిట్ట అవార్డు వరించింది.ఈ అవార్డును గుడ్లవల్లేరు మండల విద్యాశాఖఅధికారి జగన్మోహన్రావు చేతుల మీదుగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి అందుకోవడం జరిగింది. తదనంతరం దివ్యమూర్తిని శాలువాతో సత్కరించడం జరిగింది. తన ప్రతిభను గుర్తించి అవార్డు ఇచ్చినట్లు ఐ 5 యూత్ ఫౌండేషన్ పేర్కొంది. ఇప్పటివరకు తనకు 37 అవార్డులు వచ్చాయని దివ్యమూర్తి పేర్కొన్నారు. 65 చోట్ల సన్మానం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోగోట్రు నాగబాబు, కొల్లిపర అనసూయ, రంగా, సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బ్రాహ్మణపల్లి లో సర్వేడిప్యూటీ ఇన్ స్పెక్టర్ శశిధర్

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

మాడ్గుల మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధి లో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 140, పట్టా భూమి139 లోగల రైతులు ప్రభుత్వ భూములను అక్రమించారనీ ఆరోపిస్తూ గత కొన్ని రోజుల క్రితం పాత బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జేల్ల యాదమ్మ, జల్లె లక్ష్మమ్మ, యాదమ్మ లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని ఇబ్రహీంపట్నం ఆర్ డి ఓ సర్వే ఇన్స్పెక్టర్ శేఖర్ చెప్పారు. వారి ఫిర్యాదును అనుసరించి గురువారం డిజిటల్ సర్వే బృందం తో సర్వేను నిర్వహించామని 140, సర్వే నెంబర్ లోని 14 ఎకరాల 14 గుంటల భూమితో పాటు 139 సర్వేనెంబర్ లోని 15 ఎకరాల మూడు గంటల భూమిని సమగ్ర విచారణ జరిపినట్లు ఆయన తెలిపారు. ఆ నెంబర్లలోని ఇంకా కొన్ని సర్వే నెంబర్లు సర్వే చేసిన తదుపరి పూర్తి వివరాలు వెల్లడించి హద్దులను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్.



నిందితుల వద్ద ను%శీ%చి 1,22,375/- విలువ గల 4 కేజీల 900 గ్రాముల గంజాయి మరియు బజాజ్ పల్సర్ వాహనం,మొబైల్ ఫోన్ సీజ్.

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )జులై 12 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం రామవరం, టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు డొంకరాయి పరిసర ప్రాంతాల్లోని నుంచి టూ టౌన్ పరిధిలోని రుద్రంపూర్ కి నిషేధిత గంజాయిని ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న రుద్రంపూర్ తండాకు చెందిన బోడ శివ,జూలూరుపాడు మండలం కు చెందిన వనమాల వేణు మరియు మరొక మైనర్ లను రామవరం ఎస్సీబీ నగర్ గోధుమ వాగు బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి %=o%.1,21,325/- విలువగల 4 కేజీల 900 గ్రాముల గంజాయిని మరియు ఒక బజాజ్ పల్సర్ వాహనము,ఒక సెల్ ఫోన్ ను సీజ్ చేయడం జరిగిందని సీఐ రమేష్ తెలిపారు.

## ఏడో రోజు కు చేరిన అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు.




ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూలై 12 : 65 సంవ త్సరాల పైబడిన అంగన్వాడీ టీచర్లుకు 2 లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు, జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఏడో రోజు చేరాయి. ఈ సందర్బంగా అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రేమకుమారి మాట్లాడుతు అంగన్వాడీ ఆయాలకు బోన్ పరీక్షలు జరిపి, టీచర్స్, ఆయాలను సెంటర్ కు రావొద్దు అని తాళాలు అప్పజెప్పాలని అంటున్నారు.దీనితో అందరు ఆందోళన చెందుతున్నారు. కొత్త జీ ఓ వచ్చే వరకు పాత జీ ఓ ప్రకారం చేస్తున్న రిటైర్మెంట్ ప్రక్రియ ను అపాలని తాజాగా జూన్ 29 న విడుదల చేసిన మెమో నెంబర్ 1334 ను ఉపసంహరించు కొని, 65 సంవత్సరాలు దాటిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలి అన్నారు. అదేవిధంగా జీతం లో సగం పెన్షన్ గా ఇవ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో సరిత, సూరమ్మ, వెంకటేశ్వరి, ధనలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధానం పై విద్యార్థులకు అవగాహన సదస్సు



దేవరుప్పుల జూలై 12, (ప్రజా గొంతుక):-

దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలోని జేఎంజే ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని విద్యార్థులకు సోషల్ క్యాబినెట్ లీడర్స్ ఎలక్షన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాల సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం ఆరోగ్య మేరీ మాట్లాడుతూ.. ఎన్నికల విధానాన్ని విద్యార్థులకు తెలియ చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు పారిశ్రామిక సంస్థలు, బ్యాంకులు లారీ,



వ్యాన్ అసోసియేషన్ లను సందర్శించిన సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ పాల్గొన్నారు. ఎలాంటి అసంఘటనియా సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, వాటికి సంబంధించిన తనిఖీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, నేటి యువత చెడు అలవాట్లకు బానిసలై చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మంచి నడవడికపైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చుట్టుపక్కల గాని మీ గ్రామంలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన 100 కు, స్థానిక పోలీస్ స్టేషన్ గాని ఫోన్ చేసి సమాచారం అందజేయాలని తెలిపారు. తెలుగులో



# తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

## రాష్ట్ర నాయకులను కలిసిన బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్





ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ శుక్రవారం కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన మల్లిక కన్వెన్షన్, శంషాబాద్ నందు తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రావడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్రేమ్ రాజు తోకలశ్రీనివాస్రెడ్డి,సిద్ధు,బుక్కప్రవీణ్,వంశీ,శ్రీను,యాదవ్,నర్సింగ్,రాహుల్,సాయి ప్రదీప్,లడ్డు, మేకల ఆనంద్ ముదిరాజ్, . బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. జిల్లా ప్రధాన కార్యదర్శులు. అసెంబ్లీ కన్వీనర్లు. కార్పోరేటర్లు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కన్నీటి వీడ్కోలు పలికారు.బచ్చన్నపేట మండలం రామచంద్రపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కేశమ్మోహన్ రాజు మరియు ఉషారాణి ఇటీవలే బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లారు వారు ఆ పాఠశాలకు చేసిన సేవలకు గాను విద్యాబోధనకు గాను విద్యార్థులు అందరు కూడా తల్లిదండ్రులందరూ కూడా పాఠశాల నుంచి వెళ్ళొద్దని కన్నీటితో వీడ్కోలు సమావేశంలో తల్లిదండ్రులందరూ మాట్లాడుతూ మళ్ళీ ఇదే పాఠశాలలో మీరు రావాలని ఇక్కడే ఉండాలని కోరారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బదిలీ అయిన ఉపాధ్యాయుల కేశమ్మోహన్ రాజు పాఠశాలకు పదివేల రూపాయల విరాళం ఇచ్చారు విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు ఉషా రాణి సేవలు కూడా ఎంతో విలువైన అందరూ పొగిడారు మండల నోడల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి , మాజీ సర్పంచ్ కనకయ్య, పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ నూకల ఎల్లారెడ్డి , కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి శ్రీ సంతోష్, పాఠశాలలో ఉపాధ్యాయులు గ్రామస్తులు మాజీ సర్పంచి మల్లారెడ్డి , ఇంద్రా రెడ్డి, వినోద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి , పైసా నాగరాజు , సైనికుడు కరుణాకర్, చంద్రమౌళి గౌడ్ , సీఏ సుజాత , ఆశా వర్కర్ అనసూయ , తల్లిదండ్రులు బింగి రవి , ఏ ఏ పీసీ చైర్మన్ శ్రీమతి బింగి అరుణ , మహిళా సంఘాలు మరియు దాతలు దానయ్య, మధు బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



## కాంగ్రెస్ గూటిలో చేరిన బీఆర్ఎస్


### ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్,



ఆర్ గణేష్ గుప్తా,శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్.సుష్మా మహేందర్ రెడ్డి,

ప్రజా గొంతుక /జులై 12/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

హైదరాబాద్ బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో హస్తం పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పుష్పగుచ్చాన్ని అందించారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచరులు, ఆర్ గణేష్ గుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి, కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. తాజా చేరికతో మొత్తం 8 మంది కాంగ్రెస్‌లో చేరినట్టయింది. కాగా మరో ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యానించారు.త్వరలో బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్ పార్టీలో విలీనం కాబోతోందని అనడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. సిటీలోని ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో హిమాయత్ నగర్ డివిజన్‌కు సంబంధించిన కల్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.





## జగన్మోహన్ రెడ్డిని కలిసిన బొడ్డు ప్రవీణ్



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన జగన్ వీరాభిమాని వైఎస్ఆర్ సిపి నేత,తాడిపల్లిలోని జగన్ను కలిశారు అనంతరం వారు మాట్లాడుతూ, గతంలో తెలంగాణ నుండి తాడేపల్లి వరకు, జగన్ రెండవసారి సీఎం కావాలని సైకిల్ యాత్ర మరియు పాదయాత్ర చేశానని, జగన్ మీద ఉన్న అభిమానంతో తెలంగాణలోని జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు, మరెన్నో సేవా కార్యక్రమాలు చేశానని, జగన్ కు వివరించగా మంచి మనసున్న జగన్ మోహన్ రెడ్డి,నేను ఉన్నానని నీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు,పది సంవత్సరాలుగా కింద ఎలాగా పలకరించాడో ఇప్పుడు కూడా అదే పలకరింపు తోని పలకరించడం , చాలా అదృష్టంగా భావిస్తూ ముందుముందు జగనన్న చేపట్టబోయే కార్యక్రమాలు తెలంగాణ నుండి నా వంతు జగనన్న అభిమానిగా మరింత రెట్టింపు ఉత్సాహంతో మరెన్నో కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిసిన వగలబోయిన శ్రీకాంత్‌గౌడ్

